News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :180 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 17, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# డయాఫ్రం వాల్ నిర్మాణం మేఘాకే

- కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు చర్చలు
- ఉమ్మడిగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు
- పని చేస్తున్న గుత్తేదారుకు అప్పగించడమే మంచిదన్న కేంద్రమంత్రి
- ఆ నిర్ణయానికే ముఖ్యమంత్రి మొగ్గు
- నేడు ప్రధాని, హోం, ఆర్థికశాఖ మంత్రులతో చంద్రబాబు సమావేశాలు



డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పాత కాంట్రాక్టు సంస్థ మేఘాకే అప్పగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక అభిప్రాయానికి వచ్చాయి. శుక్రవారం కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు జరిపిన భేటీలో దీనిపై చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. మేఘా సంస్థ 2022 నాటి ధరల ప్రకారమే 73వేల క్యూబిక్ మీటర్ల డయాఫ్రం వాల్ నిర్మాణానికి సిద్ధంగా ఉండడంతో ప్రభుత్వంపై అదనపు భారం పడదని, దీంతోపాటు కొత్తగా టెండర్లు పిలిచి కొత్తవారిని ఎంపిక చేసేందుకు పట్టే సమయాన్ని ఆదా చేయొచ్చని నిర్ణయించినట్లు సమాచారం. పాత గుత్తేదారుకు ఇచ్చేందుకు తాము సానుకూలంగా ఉన్నా, లిఖితపూర్వకంగా ఆదేశాలేవీ ఇవ్వబోమని, ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వానిదే ఈ విషయంలో తుది నిర్ణయమని కేంద్ర మంత్రి వెల్లడించినట్లు తెలిసింది. త్వరలో దీనిపై తుది నిర్ణయం తీసుకొని మేఘాకే పనులు అప్పగించే అవకాశం ఉన్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చేసిన ప్రకటనల అమలు గురించి ప్రధానమంత్రి, హోంమంత్రి, ఆర్థికమంత్రి, జల్‌శక్తి మంత్రులను

వివరాలు 2లో..

# భాజపాలో విలీనానికి భారాస బేరాలు

- కేసీఆర్‌కు గవర్నర్, కేటీఆర్‌కు కేంద్రమంత్రి, హరీశ్‌రావుకు ప్రతిపక్షనేత పదవి
- భారాస రాజ్యసభ సభ్యులు = కవిత బెయిల్
- విలేకర్లతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- పీసీసీ అధ్యక్ష పదవి ఎవరికిచ్చినా అభ్యంతరం లేదని వెల్లడి
- రుణమాఫీ కానివారు కలెక్టరేట్లలో చెప్పుకోవచ్చని సూచన



"భారాసను భాజపాలో విలీనం చేస్తారని నేను భావిస్తున్నా. కేటీఆర్ దాన్ని అప్పుడప్పుడు ఖండిస్తున్నారు తప్ప.. పూర్తిగా కాదనడంలేదు. భారాస వాళ్లు ఇప్పుడు విభిన్నస్థాయిలో బేరసారాలు చేస్తున్నారు. తొలుత రాజ్యసభ సభ్యుల చేరిక ఉంటుంది. తర్వాత ఇతర పరిణామాలు జరుగుతాయి. అంతిమంగా కేసీఆర్‌కు గవర్నర్ పదవి, కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి, హరీశ్‌రావుకు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పదవి లభిస్తాయి. ఇవే వారి ప్రాధాన్యతలు. నలుగురు రాజ్యసభ సభ్యులు = కవిత బెయిల్" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీకి వచ్చిన ఆయన శుక్రవారం విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష నియామకం, రుణమాఫీ, సోదరుల రాజకీయ జోక్యం, తాను ఖరీదైన పాదరక్షలు ధరించడం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన తనదైన శైలిలో సమాధానాలిచ్చారు. నేను ఫాక్స్‌కాన్ ఛైర్మన్‌ను కలవడానికి వచ్చాను తప్ప, ఇందులో రాజకీయ ప్రాధాన్యం లేదు. ప్రధానమంత్రి, కేంద్రమంత్రుల ను కలవడం కూడా ఈ పర్యటనలో లేదు. పీసీసీ అధ్యక్షుడిగా అధిష్ఠానం ఎవర్ని నియమించినా నాకు అభ్యంతరం లేదు. అమెరికా పర్యటనను నేను పెద్దగా ప్రచారం చేసుకోలేకపోయి ఉండొచ్చు. కానీ పర్యటన లక్ష్యం నెరవేరి పెట్టుబడులు వస్తే మీడియానే ప్రచారం చేస్తుంది. ఎవరైనా వెంటనే పెట్టుబడులు పెట్టరు. వాళ్ల పాలకమండళ్లలో చర్చించిన తర్వాతే దానిపై నిర్ణయం తీసుకుంటారు. ఎంవోయూలన్నీ ప్రాథమిక ఒప్పందాలు మాత్రమే. మేం రాష్ట్రానికి ఉన్న బలాన్ని ప్రమోట్ చేశాం. ఇప్పటికిప్పుడు కాకపోయినా రెండేళ్ల తర్వాతైనా పెట్టుబడులు రావొచ్చు. తెలంగాణలో ఏ విద్యాసంస్థలో గంజాయి దొరికినా ఆ సంస్థను మూసేస్తాం. క్యాంపస్‌లోకి డ్రగ్స్ రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యాలదే. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికే హైడ్రా ఏర్పాటు చేశాం. దాని అమలుకు చట్టప్రకారం

వివరాలు 2లో..

## 'రెడ్ బుక్' పై మరోసారి క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

- ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందంటున్న వైసీపీ నేతలు
- తాను ప్రతి సభలో రెడ్ బుక్ చూపించానన్న నారా లోకేశ్
- ప్రజలు కూడా ఆమోదం తెలిపారని వెల్లడి
- అద్భుతమైన తీర్పుతో తమను గెలిపించారని స్పష్టీకరణ
- రెడ్ బుక్ కు ప్రజల మద్దతు ఉందంటూ లోకేశ్ పరోక్ష వ్యాఖ్యలు



ఏపీలో నారా లోకేశ్ 'రెడ్ బుక్' రాజ్యాంగం నడుస్తోందని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న సంఘటనలే అందుకు కారణమని వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే.

వివరాలు 2లో..

## 'ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టండి

- ఫాక్స్‌కాన్ ఛైర్మన్‌కి సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- దిల్లీలో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దిల్లీలోని తన అధికార నివాసంలో కార్పొరేట్ దిగ్గజం ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ త్రినగరానికి అనుబంధంగా అభివృద్ధి చేయబోతున్న నాలుగో నగరం 'ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కున్న చారిత్రక నేపథ్యం, ఆధునిక స్వరూపాన్ని ఆయనకు వివరించారు. "430 ఏళ్ల క్రితం పునాదులు వేసుకున్న హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా రూపాంతరం చెందింది. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడంతో మహానగరం ప్రగతిబాటలో వేగంగా పయనిస్తోంది. ఆ ప్రగతిని మరింత వేగవంతం చేసేందుకు మేం ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగ్గట్లుగా 'ఫ్యూచర్ సిటీ' పేరుతో నాలుగో నగరానికి రూపకల్పన చేస్తున్నాం.

వివరాలు 2లో..

## తెలంగాణ క్యాబినెట్ లోకి కోదండరాం?

- అడ్డంకులు తొలగడంతో ఎం ల్ సి గా ప్రమాణ స్వీకారం
- ఉద్యమ నేత కు సరైన గౌరవం ఇవ్వాలన్న ఆలోచనలో సిఎం
- ఉద్యమాన్ని ముందుండి నడిపిన నాయకుడికి గత ప్రభుత్వంలో అడుగడుగునా అవమానం
- తెలంగాణ రాష్ట్ర ప్రజానీకంలో కోదండరాం సార్ అంటే ప్రత్యేక అభిమానం
- ప్రజా ఉద్యమాలకు, నిస్వార్థ సేవకు మారు పేరు



వివరాలు 2లో..

## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం...



- సీఎం పదవిలో ఉండి రాజకీయ లబ్ధి కోసం కోర్టులపై బురద చల్లవద్దని సూచన
- బీజేపీని బద్నాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని విమర్శ
- కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్న

వివరాలు 2లో..



## అమరావతిలో నేషనల్ లా యూనివర్సిటీ

రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో మరో ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ ఏర్పాటు కానుంది. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ముందుకొచ్చింది. బీసీఐకి చెందిన 'బీసీఐ ట్రస్ట్ పెర్ల్ ఫస్ట్' అమరావతిలో లా యూనివర్సిటీ ఏర్పాటుచేస్తుంది. బీసీఐ అధ్యక్షుడు మన్నన్ కుమార్ మిశ్రాతో పాటు, కీలక సభ్యులు శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో వేర్వేరుగా సమావేశమయ్యారు. బీసీఐ ట్రస్ట్

వివరాలు 2లో..

## ఎన్ని కేసులు పెట్టినా భయపడను

విచారణ అనంతరం జోగి రమేశ్

- చంద్రబాబు నివాసంపై దాడి కేసులో విచారణకు హాజరైన జోగి రమేశ్
- నిరసన తెలిపేందుకే చంద్రబాబు నివాసం వద్దకు వెళ్లానని వ్యాఖ్య
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శ

వివరాలు 2లో..



## కొడంగల్‌లోనే తేల్చుకుందాం.. సిద్ధమా?

100 శాతం మంది రైతులకు రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే.. నేను రాజకీయాలను వదిలేస్తా
ముఖ్యమంత్రి రేవంత్‌కు కేటీఆర్ సవాల్



"ఒకే సంతకంతో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని డిసెంబరు 9 నాడు రేవంత్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్ హయాంలో రుణమాఫీ పొందిన వాళు కూడా అర్హులని చెప్పారు. మొత్తం ఈ పథకానికి ఎంత అవుతుందని అందరూ లెక్కలేశారు. రాష్ట్రంలో ఇందుకు అర్హులైన రైతులు 50 లక్షల మంది ఉంటే.. కేవలం 22 లక్షల మందికే మాఫీ జరిగింది. మొదట్లో రూ.40 వేల కోట్లు అవసరం

వివరాలు 2లో..

# తెలంగాణ క్యాబినెట్ లోకి కోదండరాం?

సుప్రీం కోర్ట్ నూతన ఎం ఎల్ సి ల నియామకం విషయం లో గవర్నర్ నిర్ణయానికి అడ్డు చెప్పబోమని గతంలో హై కోర్ట్ తీర్పు పై స్టే విధించింది. దీనితో అడ్డంకులు తొలగి శుక్రవారం మండలి చైర్మన్ సమక్షంలో మరియు ఇతర తెలంగాణ రాష్ట్ర మంత్రులు హాజరవగా ప్రో.కోదండరాం ఎమ్ ఎల్ సి గా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జాక్ చైర్మన్ గా ఆయన ఉద్యమాన్ని నడిపించిన తీరు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక అధ్యాయం. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రో. హరగోపాల్ సహచర్యంతో ఎన్నో పోరాటాలలో భాగస్వామ్యం అయిన చరిత్ర కోదండరాంది. ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూనే సామజీక పోరాటాలలో ఎంత మందిని చైతన్యం చేస్తూ సదా సిధా గా జీవితాన్ని గడపడం ఆయన శైలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కీలకమైన కోదండరాం పాత్రను చెరిపివేయాలని,తెలంగాణ పోరాటం అంటే తమ కుటుంబమే గుర్తు రావాలని కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేసిన విషయం తెలంగాణ ప్రజానీకం మర్చిపోలేదు. నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తే ఆయన ఇంటి తులుపులు సైతం బద్దలు కొట్టి ఆయన్ని కేసీఆర్ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. కేసీఆర్ ముఖ్యమంత్రి హొదాలో కోదండరాం ని దుర్భాషలాడిన సంఘటనలు కోకొల్లలు. ఎన్ని నిర్భంధాలు, నిందలు, దాడులు చేసిన కోదండరాం ప్రజా పోరాటాల నుండి మాత్రం పారిపోలేదు. విధాన పరమైన పోరాటమే తప్ప వ్యక్తి గత ఆరోపణలు, కక్ష పూరిత రాజకీయాల జోలికి ఆయన ఏనాడూ వెళ్లలేదు.స్వభావ రీత్యా ఆయన ఒక అజాత శత్రువు. కేసీఆర్ నిరంకుశ ప్రభుత్వాన్ని అంతం చేయడం కోసం ఆయన తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి సహకరిస్తూ వస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గానీ ఆయన సహచరులు కానీ ఎక్కడ పోటీ చేయకుండా బేషరుతుగా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు.

అయితే కోదండరాం సేవలను ప్రభుత్వం వాడుకోవాలని చూస్తోంది. ఆయనను కాబినెట్ లోకి తీసుకోవడం కోసం సీఎం సిద్ధంగా ఉన్నారు. అందులో భాగంగానే ఎం ఎల్ సి గా గవర్నర్ కోటా లో సిఫారసు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన కోదండరాం పాత్రను తుడిచివేయాలన్న గత ప్రభుత్వ కుట్రలకు చెంప పెట్టుగా కోదండరాం కి సరైన గౌరవం ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వం ఆలోచిస్తుంది. తెలంగాణ రాష్ట్ర కాబినెట్ లోకి తీసుకోవడం ద్వారా ఉద్యాకారుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకొనే అవకాశం రేవంత్ ప్రభుత్వానికి దొరికింది. అయితే కోదండరాం లాంటి మేధావికి కాబినెట్ లో చోటు కల్పించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వం పట్ల కూడా ఒక సదభిప్రాయం నెలకొనే అవకాశం ఉంది. ప్రస్తుతానికి విద్యాశాఖను ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారు.ఆ శాఖను కోదండరాం కి ఇవ్వాలనే అభిప్రాయం తెలంగాణ రాష్ట్ర ప్రజానీకంలో ఉంది. ఏది ఏమైనా కోదండరాం ని ఎమ్ ఎల్ సి గా చేయడం ద్వారా ఒక మంచి సంప్రదాయానికి శ్రీకారం చుట్టిన రేవంత్ సర్కార్ ఆయనకు కాబినెట్ లో చోటు కల్పించడం ద్వారా ఆయన ను అభిమానించే కోట్లాది తెలంగాణ ప్రజల మన్ననలు పొందడం మాత్రం కాయంగా కన్పిస్తుంది.




# డయాఫ్రం వాల్ నిర్మాణం మేఘాకే

- మొదటి పేజి తరువాయి

కలవడానికి ఢిల్లీకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సాయంత్రం జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు మార్గాలు, అందుకు కేంద్రప్రభుత్వ పరంగా కావాల్సిన సాయం గురించి చర్చించారు. ఈ సమావేశంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణంపై స్పష్టత వచ్చినట్లేనని ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలిపారు.

**సమయం, డబ్బు ఆదా కోసమే: మంత్రి నిమ్మల**

డయాఫ్రం వాల్ నిర్మాణంలో సమయం, డబ్బు ఆదా కోసం పాత ఏజెన్సీ ద్వారానే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం కొనసాగించాలన్న ఆలోచనతో ఉన్నట్లు రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. "పోలవరాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్న ఆలోచనతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, సీడబ్ల్యూసీ, పీపీఏ అధికారులతో గంటకుపైగా చర్చించారు. నవంబరు నుంచి ప్రారంభమయ్యే సీజన్ నష్టపోకుండా ప్రాజెక్టు పనులు పూర్తిచేసేందుకు డిజైన్లను ఆమోదించి ముందుకెళ్లాలని నిర్ణయించాం. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పాతవారితోనే కొనసాగించడమా, కొత్తగా టెండర్లు పిలవడమా అన్నదానిపై చర్చించినప్పుడు అధికారులంతా పాతవారితోనే చేయించాలన్న ఏకాభిప్రాయం వ్యక్తంచేశారు. గతంలో ఏజెన్సీ మార్చొద్దని సీడబ్ల్యూసీ, పీపీఏ హెచ్చరించాయి. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నప్పుడు 2022లో మరమ్మతుల కోసం టెండర్లు పిలిచినప్పుడు 29 వేల చదరపు మీటర్ల వాల్ పనులను రూ.390 కోట్లకు చేయడానికి పాత కాంట్రాక్ట్ సంస్థ సంసిద్ధత వ్యక్తంచేసింది. ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ 73వేల క్యూబిక్ మీటర్ల పని చేయాలి. ఇప్పుడు 2022 నాటి ధరలతో, అదే ఏజెన్సీతో కొనసాగిస్తే వాల్ నిర్మాణం ఆలస్యం కాకుండా పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తవుతుందని అధికారులంతా అభిప్రాయపడ్డారు. ఇంతకుముందు ఏజెన్సీని మార్చడం వల్ల పదేళ్లు ఆలస్యమైంది. చరిత్రలో జరిగిన తప్పులను పునరావృతం చేయకుండా, ప్రభుత్వంపై అదనపు భారం పడకూడదన్న ఉద్దేశంతో పాత ఏజెన్సీతోనే పనులు కొనసాగించాలన్న అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైంది. డయాఫ్రం వాల్ నష్టం జరగడానికి గత ప్రభుత్వ తప్పిదమే గానీ పాత ఏజెన్సీ కాదు. అప్పటి ప్రభుత్వం ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణం పూర్తిచేయకపోవడంతో దాని గ్యాప్‌ల్లో 2020 ఆగస్టులో వచ్చిన 23 లక్షల క్యూసెక్కుల వరదనీరు సుడులు తిరుగుతూ వెళ్లడంతో డయాఫ్రం వాల్ ముందున్న ఇసుక 50-60 అడుగుల లోతు కోసుకుపోయి డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు హైదరాబాద్ ఐఐటీ చెప్పింది. పాత ఏజెన్సీని కొనసాగిస్తే 2019 మే నాటికి 70-80% పూర్తయిన కాఫర్‌డ్యాం జూన్-జులై నాటికి 100% పూర్తయ్యేది. ఆ పని చేయకపోవడంతో డయాఫ్రం వాల్ దెబ్బతినింది. బావర్ అంతర్జాతీయంగా పేరున్న సంస్థ. అవసరమైతే ఆ కంపెనీ సేవలను ఉపయోగించుకుంటాం" అని నిమ్మల రామానాయుడు చెప్పారు. సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**73వేల క్యూబిక్ మీటర్లకు పని**

2022లో పాత డయాఫ్రం వాల్ మరమ్మతులు చేసినప్పుడు 29 వేల క్యూబిక్ మీటర్ల పని రూ.390 కోట్లకు అప్పజెప్పారు. ప్రస్తుతం కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టాలంటే ఆ పని 73వేల క్యూబిక్ మీటర్లకు పెరుగుతుందని అంచనా వేశారు. ఆ మేరకు పని విలువ కూడా దాదాపు రూ.వెయ్యి కోట్లకు పెరుగుతుంది. తాజాగా విదేశీ నిపుణుల బృందం చర్చలు, సిఫార్సుల నేపథ్యంలో డిజైన్లు మారే అవకాశమూ ఉంది. ఆ పరిణామాల తర్వాత పని పరిమాణం ఎంతకు పెరుగుతుందో చూడాలి. రాష్ట్ర మంత్రిమండలి తీర్మానం పూర్తయిన తర్వాత ఒప్పందం కుదుర్చుకునే సమయంలో డయాఫ్రం వాల్ నిర్మాణంలో గోదావరి గర్భంలో వంద మీటర్ల లోతు నుంచి ఈ పని చేసిన అనుభవం ఉన్నవారితో ఒప్పందం కుదుర్చుకుని ఆ పని చేపట్టాలని మేఘా సంస్థకు జలవనరులశాఖ షరతు పెట్టబోతున్నట్లు ఉన్నతాధికారులు తెలియజేశారు.

# భాజపాలో విలీనానికి భారాస బేరాలు

- మొదటి పేజి తరువాయి

పనిచేసేలా అధికారులకు స్వేచ్ఛనిస్తాం. మేం వేలు పెట్టం. నేను ఇప్పుడు ఎన్నికల ప్రయోజనాల గురించి ఆలోచించడం లేదు. ప్రజా ప్రయోజనం కోసమే పనిచేస్తున్నా. నన్ను ముఖ్యమంత్రిని చేసి ప్రజలు బాధ్యత తీర్చుకున్నారు కాబట్టి నేను ప్రజలకు మేలు చేయడమే మిగిలింది.

భారాస వాళ్లు పదేళ్లలో రుణమాఫీకి రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. మేం 30 రోజుల్లోనే రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేసి చూపించాం. దేశంలో ఇంతపెద్ద ఎత్తున రుణమాఫీ ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. దీనిపై భారాస నాయకులు ఏమీ మాట్లాడలేక.. వాళ్లకు రాలేదు, వీళ్లకు రాలేదంటున్నారు. రుణమాఫీ అందని వారి ఫిర్యాదుల స్వీకరణ కోసం కలెక్టర్ కార్యాలయాల్లో సెల్స్ ఏర్పాటు చేశాం. బాధితులెవరైనా అక్కడికెళ్లి తమ వివరాలు సమర్పిస్తే.. కచ్చితంగా పరిష్కరిస్తాం. బ్యాంకర్ల నుంచి రుణడేటా తెప్పించుకొని దాని ప్రకారమే మాఫీ చేశాం. మహిళా రైతులకు తొలి ప్రాధాన్యమిచ్చాం. ఇప్పటివరకు అన్ని బ్యాంకులూ కలిపి రూ.26 వేల కోట్లకే డేటా సమర్పించినా, మేం అదనంగా రూ.5 వేల కోట్లు కేటాయించాం.

**పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ సుముఖత**

హైదరాబాద్‌లో పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ ఛైర్మన్ దాదాపు అంగీకరించారు. భారత్‌లోని ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని మేం కోరుతున్నాం. వారొస్తే పెద్ద సంఖ్యలో ఉద్యోగాలొస్తాయి. ఇందుకోసం ఇతర రాష్ట్రాలు ఏం ప్రోత్సాహకాలు ఆఫర్ చేసినా అంతకంటే ఎక్కువగా మేం ఇస్తామని చెప్పాం.

బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు నిధులు కేటాయిస్తే.. ఆర్థికంగా చెల్లింపులు చేసుకోవాల్సి వస్తుంది. అది చేయకపోతే కేంద్రంలోని అధికార పార్టీ రాజకీయంగా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును మేం 100% ఆహ్వానిస్తున్నాం. దానికి రాహుల్‌గాంధీ కూడా కట్టుబడి ఉన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర అంశం కాబట్టి రాష్ట్ర కాంగ్రెస్ తరఫున మేం కట్టుబడి ఉన్నాం. దానివల్ల ఎదురయ్యే పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో మందకృష్ణ మాదిగకు ప్రధాని మోదీ ఆలింగనం తప్ప.. ఏమీ చేయలేదు. వర్గీకరణ వల్ల ప్రతి ఉపకులానికీ సమాన ప్రాతినిధ్యం లభిస్తుంది. ఎవరికీ అన్యాయం జరగదు. నేను ఏబీవీపీ నుంచి వచ్చిన వ్యక్తిని. అప్పట్లో కిషన్‌రెడ్డి, మురళీధర్‌రావు, రామ్‌మాధవ్‌లు మా సీనియర్లు. ఈ విషయాన్ని నేనెప్పుడూ దాచిపెట్టలేదు. చంద్రబాబునాయుడు మీ గురువా అని అడిగితే.. కాదు సహచరుడని చెబుతా. తెదేపాలో ఉన్నప్పుడు ఆయన మా నాయకుడే. కానీ ఆయన నన్ను నాయకుడిగా చేయలేదు. నేను నాయకుడిగా ఎదిగిన తర్వాతే ఆ పార్టీలో చేరాను ఉత్తరభారతానికి చెందిన అభిషేక్‌సింఘ్వీకి రాజ్యసభ స్థానం ఇవ్వడాన్ని భారాస తప్పుబట్టడంలో అర్థం లేదు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధులుగా ఉత్తర భారత దేశం వారిని నియమించిన వారికి దీని గురించి మాట్లాడే అర్హత లేదు.

నా సోదరులకు ఎలాంటి ప్రభుత్వ హొదా లేదు. వాళ్లు ఎందులోనూ జోక్యం చేసుకోవడంలేదు. మాది పెద్ద కుటుంబం. 150 మంది కజిన్స్ ఉన్నారు. కొందరు 30 ఏళ్లుగా అమెరికాలో ఉంటున్నారు. మా కుటుంబంలో 50% అమెరికాలోనే ఉన్నారు. వారు స్వతంత్రంగా జీవించడంలో తప్పేంటి? ఆస్ట్రేలియా వెళ్తే భారాస నాయకులకెందుకు బాధ. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే సోదరులంతా వారి పనులు వదిలిపెట్టి ఇంట్లో కూర్చోవాలా? నా సోదరుడి కంపెనీకి ఇథనాల్ తయారీలో సొంత పేటెంట్ ఉంది. వారు వచ్చి తెలంగాణలో పెట్టుబడి పెడతామంటున్నారు. అంతే తప్ప వారికి ప్రభుత్వం తరఫున ఏ ప్రయోజనాలూ ఇవ్వడంలేదు. పెట్టుబడుల కోసం ఫాక్స్‌కాన్ వారిని ఆహ్వానిస్తున్నప్పుడు తెలంగాణ వారిని ఎందుకు ఆహ్వానించకూడదు?

భారీ ఖర్చుతో ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు వేసుకొనే బూట్లు, చెప్పుల ఖరీదు గురించి మాట్లాడటంలో అర్థం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో వార్డు మెంబర్‌గా పోటీ చేసేవారు కూడా రూ.1-2 లక్షల విలువైన చెప్పులు వేసుకుంటున్నారు.

# 'ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టండి

- మొదటి పేజి తరువాయి

అక్కడ విద్య, వైద్యం, క్రీడలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాలను బహుముఖంగా విస్తరించనున్నాం. ప్రస్తుత ఆధునిక ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నాం. నవతరం పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన పాఠ్యాంశాల రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నాం.

అందులో భాగంగా నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయం పాలకమండలి ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రను, వైస్‌ఛైర్మన్‌గా శ్రీనివాసరాజును నియమించాం. ఈ నేపథ్యంలో నాలుగో నగరంలో పరిశ్రమలు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సంస్థకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతోపాటు అన్నిరకాలుగా అండగా ఉంటాం. పారిశ్రామిక అనుకూల విధానాలను అనుసరిస్తున్న తెలంగాణపై భరోసా ఉంచి మా నాలుగో నగరంలో పెట్టుబడులు పెట్టండి" అని రేవంత్‌రెడ్డి ఆ సంస్థ ఛైర్మన్ యంగ్ లియూను ఆహ్వానించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు సీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది. "నాలుగో నగరం రూపకల్పనలో సీఎం దార్శనికత, ఆయన అనుసరిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు ఎంతో ఆకట్టుకున్నాయి. మీ విజన్ అద్భుతంగా ఉంది. నేను సాధ్యమైనంత త్వరలో హైదరాబాద్‌కు వస్తా. అంతకుముందే మా చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్, సంస్థ భారత ప్రతినిధి వీలీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్‌కు వస్తుంది" అని యంగ్‌లియూ హామీ ఇచ్చినట్లు సీఎంవో వెల్లడించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్‌రంజన్, ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఎస్కే శర్మ, ఫాక్స్‌కాన్ సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్‌చెన్, సీబీజీ జీఎం జో వూ, చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్, సీఎస్‌బీజీ డీజీఎం సూషోకూ, సంస్థ భారత దేశ ప్రతినిధి వీలీ పాల్గొన్నారు.

**ఫాక్స్‌కాన్ ఛైర్మన్‌తో రాహుల్‌గాంధీ సమావేశం**

దిల్లీ: దిల్లీలో శుక్రవారం ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూతో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సమావేశమయ్యారు. "ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూతో ఈ రోజు ఉదయం సమావేశమవడం సంతోషంగా ఉంది. భారత్, ప్రపంచంలో సాంకేతిక ఆవిష్కరణల భవిష్యత్తు గురించి చర్చించాం. సరైన మద్దతు లభిస్తే భారతీయ టెక్నాలజీ రంగం గొప్ప మలుపు తిరుగుతుంది" అని రాహుల్‌గాంధీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

## ఎన్ని కేసులు పెట్టినా భయపడను

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నివాసంపై మాజీ మంత్రి జోగి రమేశ్ దాడి చేసేందుకు తరలి వెళ్లిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున తన అనుచరులతో వెళ్లిన జోగి రమేశ్... బాబు నివాసంపై దాడికి యత్నించారు. ఈ ఘటనకు సంబంధించి మంగళగిరిలోని పీఎస్ లో విచారణకు జోగి రమేశ్ హాజరయ్యారు. తనతోపాటు ఘటన సమయంలో వినియోగించిన కారు, ఫోన్ ను తీసుకొచ్చారు. పోలీసుల విచారణ అనంతరం మీడియాతో జోగి రమేశ్ మాట్లాడుతూ... ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తానని తెలిపారు. కేవలం నిరసన తెలిపేందుకు మాత్రమే తాను చంద్రబాబు నివాసం వద్దకు వెళ్లానని చెప్పారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు సూపర్ సిక్స్ పథకాలను ఎప్పుడు అమలు చేస్తారని చూస్తుంటే... చంద్రబాబు, లోకేశ్ మాత్రం రెడ్ బుక్ అమలు చేసే పనిలో ఉన్నారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. తనపై చంద్రబాబు కక్షసాధింపులకు దిగారని అన్నారు. తన కుమారుడిని కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'రెడ్ బుక్' పై మరోసారి క్లారిటీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "రెడ్ బుక్ లో నేను ఏం చెప్పాను? ఓసారి పరిశీలించుకోండి. రెడ్ బుక్ గురించి ఇవాళ నేను చాలా క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. నా ప్రతి ప్రసంగం గమనించండి... ఎవరైతే చట్టాలు ఉల్లంఘించి కార్యకర్తలను, ప్రజలను ఇబ్బంది పెట్టారో వాళ్లని నేను వదిలిపెట్టను అని స్పష్టంగా చెప్పాను. మరోసారి చెబుతున్నా ను... చట్టాలు ఉల్లంఘించినవాళ్లను వదిలిపెట్టను అని చెప్పాను. జోగి రమేశ్ గారి అబ్బాయి ఏం చేశాడో ప్రజలు తెలుసుకోవాలి. అగ్రిగోల్డ్ భూముల పత్రాలు తీసుకుని, నకిలీ పత్రాలు సృష్టించి, అతడి పేరు మీద బదిలీ చేసుకుని, ఆ భూములను అమ్మేశాడు. అగ్రిగోల్డ్ బాధితులు చాలామంది ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారు. వారికి రావాల్సిన డబ్బులు ఇంకా అందలేదు. అగ్రిగోల్డ్ భూములకు నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూములు అమ్మేసి డబ్బులు సంపాదించాడు... అతడిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోకూడదా? రేపు మద్యం వ్యవహారంలోనూ చర్యలు తీసుకుంటాం, ఇసుక దందాల్లోనూ చర్యలు తీసుకుంటాం. అడ్డగోలుగా ప్రజలు భూములు దోచేస్తే మేం పట్టించుకో కూడదా? ఆ రోజు నేను ఊరూరా రెడ్ బుక్ గురించి మాట్లాడా ను, ఎవరైతే చట్టాలు ఉల్లంఘించారో వారిని నేను వదిలిపెట్టే ప్రశ్నే ఉండదు అని ప్రజలకు హామీ ఇచ్చాను. ప్రజలకు రెడ్ బుక్ చూపించి మరీ చెప్పాను... అందుకే ప్రజలు మాకు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. రెడ్ బుక్ వల్లే మేం గెలిచామని చెప్పడంలేదు... అందరి కృషి వల్ల గెలిచాం... అందులో రెడ్ బుక్ కూడా ఒక భాగం.నేను వెళ్లిన ప్రతి నియోజకవర్గంలో గెలిచాం... అక్కడ నేను ప్రతి సభలో రెడ్ బుక్ చూపించాను. ఎవరైతే తప్పు చేశారో వారిని వదిలిపెట్టవద్దని ప్రజలు కూడా స్పష్టంగా మాకు తీర్పు ఇచ్చారు" అని నారా లోకేశ్ వివరించారు.

## అమరావతిలో నేషనల్ లా యూనివర్సిటీ

- మొదటి పేజి తరువాయి

ఆధ్వర్యంలో బెంగళూరులో 1986లో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, 2022లో గోవాలో ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటయ్యాయి. అవి రెండూ ప్రతిష్ఠాత్మక సంస్థలుగా పేరొందాయి. ఇప్పుడు అదే కోవలో అమరావతిలో బీసీఐ ట్రస్ట్ లా యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని చంద్రబాబు 'ఎక్స్' వేదికగా తెలిపారు. "దేశంలో న్యాయవిద్యను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే దిశగా ముందడుగు పడింది. అమరావతిలో బీసీఐ నెలకొల్పే యూనివర్సిటీలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటవుతుంది. న్యాయ, అనుబంధ రంగాల్లో ఉన్నత విద్యావకాశాల కల్పనకు, నైపుణ్యాభివృద్ధికి అది ఎంతో దోహదం చేస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిలో ఐకానిక్ భవనంగా నిర్మించనున్న హైకోర్టుకు సమీపంలోనే న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు బీసీఐ స్థలం కోరుతున్నట్టు సమాచారం. యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్టు బీసీఐ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఆలూరి రామిరెడ్డి 'ఈనాడు'కు తెలిపారు. గవర్నర్, సీఎంలను కలిసిన వారిలో బీసీఐ ఉపాధ్యక్షుడు ప్రభాకరన్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అపూర్వకుమార్ శర్మ, బీసీఐ కార్యదర్శి సుమంతో సేన్, సభ్యులు సురేశ్‌చంద్ర శ్రీమాలి, అమిత్వేద్ అశోక్‌పాండే, నళిని చతుర్వేది తదితరులున్నారు.

## కొడంగల్‌లోనే తేల్చుకుందాం.. సిద్ధమా?

- మొదటి పేజి తరువాయి

అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ తర్వాత లెక్క మారింది. రూ.31 వేల కోట్లకే రుణమాఫీ అని మంత్రివర్గం తీర్మానం చేసింది. బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు పెట్టారు. కానీ ఇటీవల ఖమ్మం సభలో స్వయంగా సీఎం రేవంతే రూ.17,934 కోట్లు ఇందుకు ఖర్చుపెట్టామని చెప్పారు. రూ.40వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. కేవలం రూ.17,934 కోట్లతో రుణమాఫీ ఎలా సాధ్యమైంది? ఈ ఒక్క అంశం చాలు.. రైతులను కాంగ్రెస్ పార్టీ ఎంతగా మోసం చేసిందో అర్థమవడానికి" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని, ఇది ఈ శతాబ్దపు మిలియన్ డాలర్ల జోక్ అని ఎద్దేవా చేశారు. "మహబూబ్‌నగర్ జిల్లాలో 1.72 లక్షల మంది రైతులుంటే.. వారిలో 71 వేల మందికి మాత్రమే రుణమాఫీ అయింది. ఖమ్మం జిల్లాలో 3,73,157 మంది రుణమాఫీ అర్హులుంటే.. మూడు విడతల్లో 1.16 లక్షల మందికే మాఫీ జరిగింది. ఇదేదో మోసమని భావించే రాహుల్ గాంధీ రుణమాఫీ సభకు రాలేదు. ఇంతదానికి హరీశ్‌రావు రాజీనామా చేయాలని మీరు అంటున్నారు. రుణమాఫీపై రైతుల ముందుకెళ్దామా? మందీమార్బలం లేకుండా మీడియాతో కలిసి మీ నియోజకవర్గమైన కొడంగల్‌లోనే తేల్చుకుందాం... సిద్ధమేనా? 100 శాతం మందికి మాఫీ జరిగిందని మీరు నిరూపిస్తే.. నేను రాజకీయాలను వదిలేస్తా" అని కేటీఆర్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.

**సీఎం రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలి**

"ఎందరికో ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని రైతన్నలను మోసం చేశారు. ఇందుకు సీఎం రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలి. వానాకాలానికి ఇవ్వాల్సిన రైతు భరోసాను ఎగ్గొట్టారు. ఇంత దిగజారుడు ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదు. రేవంత్ చేస్తున్న మోసాలకు గిన్నిస్ బుక్ వాళ్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. రేవంత్‌రెడ్డి పిచ్చి, పిచ్చి మాటలు మానేయాలి. ఆయన మానసిక స్థితి సరిగా లేనట్లుంది. ఆయన కుటుంబ సభ్యులు దీన్ని గమనించాలి" అని కేటీఆర్ విమర్శించారు. "నిన్న పార్టీ సమావేశంలో యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల సోదరీమణులకు మనస్తాపం కలిగితే.. నేను క్షమించమని కోరాను. అదీ నా హుందాతనం. నా అక్కాచెల్లెమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు. రేవంత్‌రెడ్డికి అదే సంస్కారం ఉంటే.. మహిళా శాసనసభ్యులను విమర్శించిన దానికి క్షమాపణ చెబుతారా? సెప్టెంబరులో నాతో సహా మా పార్టీ నేతలంతా ఇతర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పనితీరుపై అధ్యయనం చేసేందుకు వెళ్తాం. తెలుగుదేశం, వైకాపాలలో మంచి ఉంటే స్వీకరిస్తాం" అని కేటీఆర్ వివరించారు.

**అబద్ధాలతో విశ్వసనీయతను సంపాదించలేరు**

భారాస ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని, పనులను అబద్ధాలతో కొట్టేసే ప్రయత్నం చేసినా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకం మిమ్మల్ని ఎప్పటికీ విశ్వసించదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. 'ఎక్స్' వేదికగా శుక్రవారం సీఎంపై పలు విమర్శలు చేశారు. "మొన్న 30 వేల ఉద్యోగాలు మీరే ఇచ్చారన్నారు. నిన్న కాగ్నిజెంట్ కంపెనీని మీరే తెచ్చామన్నారు. నేడు సీతారామ ప్రాజెక్టును మీరే కట్టారంటున్నారు. మా కష్టాన్ని ఎన్నిసార్లు మీ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తారు? అబద్ధాలతో ఇంకా ఎన్నిసార్లు మభ్యపెట్టాలని చూస్తారు? మీరు శ్రీకారం చుట్టి మీరే లక్ష్యాన్ని చేర్చిననాడు అది మీ సమర్థతకు ప్రతీక అవుతుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# దేశానికి స్వతంత్రం వచ్చిన మా గ్రామానికి ఇంకా రాలేదు

- భారతదేశంలో మా గ్రామం ఉందా లేదా
- ఇరిగేషన్ అధికారులు రాళ్లకత్వ గ్రామస్తుల గోడు వినండి.
  మైనింగ్ అధికారులు మా పైన దయ చూపండి.



**సి కె న్యూస్ ప్రతినిధి** పటాన్చెరు నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసి నూతనంగా ఏర్పాటు చేస్తున్న కంకర క్వారీ క్రషర్లపై రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఉద్దేశంతో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది దేశానికి స్వాతంత్రం వచ్చిన మా గ్రామానికి ఇంకా రాలేదని చెరువు కుంటలను పాడిపంటలను ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేసి గ్రామాన్ని రక్షించినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని రాళ్లకత్వ గ్రామ ప్రజలు భావిస్తున్నారు మా గ్రామం భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నదా లేదా .మా గోడును ఎందుకు పట్టించుకుంటలేరు అని తీవ్రంగా మండిపడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అనుమతులు రద్దు చేయాలని లేనియెడల గ్రామాన్ని రక్షించుకోవడం కోసం పిల్లోడి నుండి ముసలోడి వరకు ప్రాణాలను ఫణంగా పెట్టి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఏదైనా అవంచనీయ సంఘటనలు తలెత్తితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంగారెడ్డి జిల్లా ఉన్నత అధికారులు బాధ్యత వహించాల్సిందిగా పత్రిక ముఖంగా తెలియజేయుచున్నాము అన్నారు.

## మృతుడు కోల ప్రతాప్ కుటుంబానికి ఆర్థిక సాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూరు ఎం: మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన కోల ప్రతాప్ గత కొన్ని రోజులుగా అన్నారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది... విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు మృతుడు కోల ప్రతాప్ (రెడ్డి) గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారి ఆదేశానుసారం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ఙూాజూ% ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,%ఙూాజూ% డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోల లక్ష్మయ్య, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకన్న ,శాలివాహన సంఘం అధ్యక్షులు ఎలగందుల సైదులు, నాయకులు జన్నాయికోడే యుగేందర్, పైళ్ల బుచ్చిరెడ్డి, దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేశం, రాచమల్ల జగదీశ్వర్, యాస నర్సి రెడ్డి,సుల్తాన్ పురుషోత్తం, దేవరకొండ రాం, ఎలబోయిన లింగయ్య, ఆలేటి నర్సింహా, జన్నాయికోడె మురళి, చిత్తర్ల అనిల్, తొండల అనిల్, యాస సుబాష్ రెడ్డి,దిగోజు భరత్ , నంగునూరి శివ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న ఎంపీ బలరాం నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,** మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్ శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, స్వామి వారి పూజా కార్యక్రమాల్లో ఎంపీ బలరాం నాయక్ తో పాటుగా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కూడా పాల్గొన్నారు.

భద్రాచల సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న వారిలో మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస రెడ్డి , కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,అన్నెం రామిరెడ్డి, భూక్య రంగ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దర్శి సాంబశివరావు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరెల సుధీర్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకట రమణారెడ్డి,బూర్గంపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ,అబిద్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, ఒంగోలు దేవకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల కాంగ్రెస్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు నియోజకవర్గం ,ఆగస్టు16, సీకే న్యూస్.**

ఈరోజు పలమనేరు లో,ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేతుల మీదుగా, అన్నా క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింది.

ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ. .. రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను, పునః ప్రారంభించడం జరిగిందని, గత ప్రభుత్వం పేదవారికి పెట్టే భోజనాన్ని లాక్కుందని, చంద్రబాబు నాయుడు సీఎంగా అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అన్నా క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని, ఎన్టీఆర్ ఆశయసాధనకు అనుగుణంగా, పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, తెలుగుదేశం ప్రభుత్వం, అన్నా క్యాంటీలను పునః ప్రారంభించిందని, ఈ సందర్భంగా అమర్ నాథ్ రెడ్డి తెలియజేశారు.

గత ప్రభుత్వం ఇక్కడ ఉన్న క్యాంటీన్ మూసివేస్తే, ఎన్టీఆర్ విగ్రహం వద్ద రెండు సంవత్సరాలు దాతల సహకారంతో, తెలుగుదేశం పార్టీ నాయకుల అండదండలతో పేదలకు అన్నం పెట్టే కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిందని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ఆయన మాట్లాడుతూ.... తమిళనాడు గవర్నమెంటును చూసి మనం నేర్చుకోవాలని, డిఎంకె, ఏడీఎంకే ఏ పార్టీ ఉన్నా అమ్మ క్యాంటీన్ లను నిర్వహిస్తున్నారు అని ఈ క్యాంటీన్లు ఎల్లవేళలా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలియజేశారు.



దాతలు, స్వచ్ఛంద సంస్థలు చాలామంది ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తున్నారని తెలియజేశారు.

ఈరోజు ఈ అన్న క్యాంటీన్లో, బ్రేక్ ఫాస్ట్ ఉచితంగానే నాగరాజు, ఖాజాపీర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు. పంజాణి ఎక్స్ ఎంపీటీసీ చెంగారెడ్డి ఈరోజు 20 వేల రూపాయలు అన్నా క్యాంటీన్ నిర్వహణకు ఇచ్చినట్టు ఆయన తెలియజేశారు.

ప్రతిరోజు వెయ్యి మందికి ఈ క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఉత్పత్తి లక్ష్యాల సాధనకు భారీ యంత్రాల పని గంటలు పెంచండి.

- చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర ఎన్ బలరాం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**సింగరేణి కాలరీస్ చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం, మణుగూరు ఏరియా లో అధికారిక పర్యటన లో భాగంగా డైరెక్టర్ ( పీ, పి) జి వేంకటేశ్వర రెడ్డి, మరియు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు సంబందిత అధికారుల తో కలిసి, మణుగూరు ఏరియా లోని మణుగూరు ఓసి ని సందర్శించారు.

ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ఓసిని సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి మరియు ఓబిడ వెలికితీత ప్రక్రియను పరిశీలించిన అనంతరం క్వారిలోని 640 ఆర్ ఎల్ కోల్ బెంచ్ వద్దకు వెళ్ళి భారీ యంత్రాల ద్వారా లోడింగ్ చేస్తున్న పరిశీలించారు, ఎంఎన్‌జిఓసిఎల్ యొక్క బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత, రవాణా మరియు నాణ్యత మొదలగు వాటి గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఎన్‌జిఓసి సిహెచ్‌పి చేరుకొని అక్కడ బొగ్గు నిల్వలను, బొగ్గు లోడింగ్ విధానాన్ని పరిశీలించారు.

ఈ సంధర్భంగా చైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ డిమాండ్ కి తగ్గ బొగ్గు ఉత్పత్తి రవాణా నిరాట%శీ%కంగా జరగాలంటే ముందస్తు ప్రణాళికలతో రోజు వారి బొగ్గు సరఫరా చేయడం తో పాటు బొగ్గు నిలువలు ఎల్లపుడు సిద్ధంగా ఉండేలా సమిష్టి కృషితో లక్ష్యాలను సాధించాలి. శ్రామిక శక్తి,యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో పని గంటలు వినియోగించుకుని రక్షణతో కూడిన లక్ష్యాలు సాధించాలి అలాగే బొగ్గు సరఫరా చేయుటకు బెల్ట్ సిస్టమ్ ఎలాంటి అంతరాయం లేకుండ పూర్తి స్థాయి లో బొగ్గు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే కోల్ పిక్కింగ్



సక్రమంగా జరుపుతూ నాణ్యమైన బొగ్గును వినియోగదారుల కు సరఫరా చేయాలని సూచిస్తూ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలన్న ఓబి వెలికితీత సకాలంలో నిర్దేశిత లక్ష్య%శీ% ప్రకారం పూర్తి చేయాలని, భారీ యంత్రాలను రోజుకు 24 గంటలలో ప్రస్తుతం కేవలం 13 లేదా 14 గంటలు మాత్రమే వినియోగిస్తున్నామని దీని వల్ల ఉత్పత్తి ఉత్పాదకత తగ్గుతోందని, కాబట్టి భారీ యంత్రాల పని గంటలను 18 గంటలు నిరాటంకంగా వినియోగించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అలాగే వర్షాకాలపు నీరు క్వారీలలో నిలువ ఉండి, బొగ్గు ఉత్పత్తి, సరఫరాకు ఆటంకం కలుగకుండా సరిపడా మోటర్లను ఏర్పాటు చేసుకొని నీటి పంపింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ , ప్రాజెక్ట్ అధికారి ఎంఎన్‌జిఓసిప శ్రీనివాస చారి , ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం పి వీరభద్ర రావు , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , ప్రాజెక్ట్ ఇంజినీర్ రమేశ్, మేనేజర్ ఎంఎన్‌జిఓసి రాజేశ్వర రావు , ఏరియా సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, సేఫ్టీ అధికారి ఎంఎన్‌జిఓసిం భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొనారు.

# మరణంలోనూ భర్తకు తోడుగా వెళ్లిన భార్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు నిమిషాల వ్యవధిలో మృతి చెందటం ఆ కుటుంబాన్ని కలచి వేసింది. మణుగూరులో నివాస ముండే కొమ్ము సోమయ్య తన వ్యవసాయ పొలంలో పనులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో పొలం లోనే కుప్పకూలి పోయి ప్రాణాలు విడిచాడు. మధ్యాహ్నం దాటిన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య కొమ్ము శంకరమ్మ, అతని కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఇంటికి సోమయ్య మృతదేహం చేరుకోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. భర్త సోమయ్య మృతి చెందడంతో తట్టుకోలేని శంకరమ్మ నిమిషాల వ్యవధిలోనే గుండె పోటుకు గురై కుప్పకూలిపోయింది. వెంటనే బంధవులు ఆమెను హాస్పిటల్‌కు తరలించినా, అప్పటికే ఆమె మృతి చెందిందని డాక్టర్ తెలిపారు.

దుఃఖంలో ఉన్న ఆ కుటుంబం మరింత కుంగిపోయింది. వీరికి ముగ్గురు కుమారులు అంతా వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. మణుగూరు లో అంటూ వ్యవసాయ పనులు చూసుకునే దంపతులు ఇద్దరు ఇలా గంట వ్యవధిలోనే చనిపోవడంతో అందరిని కలచివేసింది. ఒకరి తరువాత ఒకరు వృద్ధ దంపతులు మృతి చెందడం తో ఆ కుటుంబం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఎంతో అన్యోన్యంగా ఉండే సోమయ్య %-% శంకరమ్మ దంపతుల మృతితో వారు నివాసముండే, బాలాజీ నగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి, వృద్ధ దంపతుల మృత దేహాలను చూసి బంధువులు, స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు...

# అభాగ్యునికి 'ఆధార్'తో బాసట.

- యూడాయ్ ఉన్నతాధికారల చొరవ.
- చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపిన వృద్ధుడు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 16,**కాలు విరిగి చికిత్స చేయించు కోవటానికి ఆధార్ కార్డు లేక అవస్థలు పడుతున్న ఓ అభాగ్యునికి యూడాయ్ ఉన్నతాధికారులు బాసటగా నిలిచిన సంఘటన శుక్రవారం భద్రాచలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలంలో శిల్పినగర్ ప్రాంతంలో చెల్లూరి మల్లయ్య అనే వృద్ధుడు బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తుండు. గత ఆరు నెలల క్రితం చిన్న జీయర్‌స్వామి మఠం వద్ద డ్రైనేజీలో పడి కాలు విరిగింది. చికిత్స చేయించుకోవటానికి ఆర్థిక స్థోమత సరిపోలేదు. ప్రభుత్వాసుపత్రి కి వెళ్తే ఆరోగ్యశ్రీలో సర్జరీ చేయటానికి ఆరోగ్య శ్రీ అడిగారు. దీంతో విరిగిన కాలుతో ఆరు నెలలుగా అష్టకష్టాలు పడుతున్నాడు. ఈ క్రమంలో బిక్షాటన చేసుకుంటూ శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లోని చేతనా మీ సేవా వద్దకు వచ్చి తన గోడును నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్‌కు వెల్లడించారు. దీంతో స్పందించిన రంజిత్ యుడాయ్ ఉన్నతాధికారి చైతన్య రెడ్డిను సంప్రదించి వివరాలు పంపాడు. సత్వరమే స్పందించిన చైతన్య రెడ్డి ఆయన పేరు, ఇతర వివరాలతో ఆధార్ నెంబర్‌ను తెలపటంతో రంజిత్ ఉచితంగా ఆధార్ కార్డును ప్రింట్ చేసి పట్టణ ప్రముఖులు వాసిరెడ్డి రమేష్‌బాబు చేతుల మీదుగా అందచేశారు. ఆరు నెలలుగా పడుతున్న కష్టానికి మీ సేవ నిర్వహకులు స్పందనతో వెంటనే లభించటంతో కన్నీళ్లతో మల్లయ్య చైతన్య రెడ్డి, రంజిత్‌నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ సేవా సిబ్బంది ఈశ్వర్, విజయ్, ఉపాధ్యాయులు ధారావత్ భాస్కర్, బాసు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి..డొంకెన గణేష్ గౌడ్



**సీకే న్యూస్ ప్రతినిధి( సంపత్) ఆగస్టు16:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని మండల యువజన కాంగ్రెస్ నాయకులు,డొంకెన గణేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మడమ తప్పదని మరోసారి నిరూపించామని.తెలంగాణ ఉద్యమ సమయంలో తల్లి సోనియాగాంధీ తెలంగాణ ఇస్తానని హామీ ఇచ్చిందని చారని గుర్తు చేశారు.శాసనసభ ఎన్నికల ముందు ఈ వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారని,ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రుణమాఫీ చేసామని అన్నారు.నియోజకవర్గ ప్రజల తరపున బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సారపు యాదగిరి గౌడ్, కానుగు బాలరాజు గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్ కు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డొంకెన బాలరాజు, పాండు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదని రైతుల్లో ఆందోళన

- చేతకాని హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డివెంటనే రాజీనామా చేయాలి
- భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**సి కే న్యూస్ :ఆగస్టు 16:** ఆగస్టు 15 లోపు 2 లక్షల లోపు రుణమాఫీ చేస్తా అని రైతులను మభ్య పెట్టాడని భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చేతగాని హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి గారు వెంటనే రాజీనామా చేయాలని కోరడం జరిగింది,రెండు లక్షలు దేవుడు ఎరుగు లక్షలోపు ఉన్నవారికి రుణమాఫీ కాలేదని పాసుబుక్ ఆధారంతో రుణమాఫీ చేస్తానని రేషన్ కార్డుకు అనుసంధానం సరికాదని గ్రామాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారని రైతుల యొక్క రుణమాఫీ సమస్యను వెంటనే అధికారులతో పరిశీలింప చేసి రైతులను ఆదుకోవాలని కోరడం జరిగింది. లేని పక్షాన రుణమాఫీ కానీ రైతులతో ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది.

# ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలి.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**
వేరే రాష్ట్రాల నుండి భద్రాచలం కు వచ్చే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన పాత తరం కళాకృతులు మరియు వాటి చరిత్ర తెలిసే విధంగా మ్యూజియములో పొందుపరచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.
శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ను ఆయన సందర్శించి, మ్యూజియం లోని పాత తరానికి సంబంధించిన కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండి భక్తులతో పాటు, పాపికొండలు తిలకంచడానికి టూరిస్టులు అధికంగా వస్తారని, వారు తప్పని సరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. మ్యూజియమును టూరిస్ట్ స్పాట్గా చేయాలంటే మ్యూజియమును ఇంకా అభివృద్ధి చేయాలని, అలాగే ఆదివాసి గిరిజన గ్రామాలలో పాతతరం సంతతికి చెందిన ఇండ్లు, గిరిజన కుటుంబాలు, గొడ్డు గోదా పాతకాలం అరకలు, బుట్టలు వారు ధరించే నగలు అన్నీ ఉండే విధంగా ఏర్పాటు చేసుకొని, గిరిజన మ్యూజియం సందర్శనకు వచ్చిన వారికి ఆ పల్లెటూరులో ట్రైబల్ కల్చర్ మరియు ఆదివాసి వంటకాలు పాత తరం వస్తువులు బస చేయడానికి పూరి గుడిసెలు ఉండే విధంగా చూసుకుంటే వచ్చిన టూరిస్టులు అక్కడ బస చేసి వారు అనుభూతి చెంది ఆనందిస్తారని, అక్కడి గిరిజనుల జీవన విధానాలు టూరిస్టులకు తెలియజేసే విధంగా చూడాలని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంను టూరిస్ట్ స్పాట్గా తయారు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, చలపతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేరువులో స్నానం చేయడానికి వెళ్లిన వ్యక్తి .ప్రమాదవశాత్తు. యువకుడు మృతి



**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ ( కొండి.శ్రీనివాస్ )**
చేగుంట మండలం చందాయి పేట్ గ్రామానికి చెందిన అచంపేట్ మహేష్ (26) తండ్రి అచ్చంపేట వెంకటేష్ . మహేష్ అనే వ్యక్తి గురువారం నాడు గ్రామం లో ఉన్న దేవుని చెరువులో నిన్న మధ్యాహ్నం స్నానం చేసేందుకు వెళ్లి కాలుజారి ప్రమాదవశాత్తు నీళ్లలో. మునిగిపోయాడు, నేడు శుక్రవారం గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా శవం లభించింది, తండ్రి అచ్చంపేట వెంకటేష్ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై బాలరాజ్ కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు,

## యన్ కే యస్ (నల్ల కృష్ణ స్వామి )నెట్ వర్క్ ఆఫ్ నాలేడ్జ్ సీకర్స్ ఫౌండేషన్ కు రవీంద్ర నాథ్ ఠాగూర్ సేవా పురస్కారం








**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
యన్ కే యస్ (నల్ల కృష్ణ స్వామి) నెట్ వర్క్ ఆఫ్ నాలేడ్జ సీకర్స్ ఫౌండేషన్ కు రవీంద్ర నాథ్ సేవ పురస్కారం దక్కింది. యన్ కే యస్ ఫౌండేషన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్ల పంపిణీ, క్రీడలలో ప్రతిభ కనభర్చిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానం మరియు యన్ కే యస్ ఫౌండేషన్ వివిధ స్వచ్ఛంద సంస్థ లతో కలసి భాగస్వామ్యం గా విద్య హక్కు చట్టాల పై అవగాహణ, రైతుల సమస్యలపై రైతు చట్టాల పై అవగాహనా, యువజన హక్కుల పై అవగాహనా, మహిళా హక్కుల పై అవగాహన కార్యక్రమాలు,సేవాకార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను జీసియస్ వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని హొటల్ సుప్రభాత్ లో నిర్వహించిన కార్యక్రమం జబర్దస్త్ నటుడు అప్పారావ్, సీని నటుడు పృథ్వి రాజ్, హీరోయిన్ వాన్య ఆగర్వాల్, పోలీస్ అధికారి సీతయ్య ల చేతుల మీదుగా యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి కి అవార్డు అందజేసీ సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, విద్యావేత్త,మాజీ యస్ యం సీ చైర్మన్ మా సోదరుడు కీ,, శే నల్ల కృష్ణ స్వామి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ ద్వారా సమాజానికి ఉపయోగ పడే మరిన్ని విస్తృత కార్యక్రమాలు చెపడుతామని అన్నారు.

## 22న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ .

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని, ఇంకా ఎన్నో హామీలు ఎన్నికల ముందు మానీ పేస్టోలో ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో 22న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్,మండల కార్యదర్శి తాటి రాజు ప్రజలకు పిలుపునిచ్చారు.
స్థానిక గుడిపాడు లో చలో హైదరాబాద్ పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కార్మికులు,విద్యార్థులు,యువకులు,మహిళలు, తదితరు అన్ని వర్గాల ప్రజాలు సమస్యలతో నిరంతరం సతమతమవుతూనే ఉన్నారని,వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి రక్షించడానికి ఎంఎస్పీ కోసం కేంద్రంతో కొట్లాడటం తో పాటు అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాల్సి ఉన్నదని, అలానే పాత రుణాలు మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు ఇవ్వాల్సి ఉందని కార్మికులకు కనీస వేదం చట్టం అమలు చేసి వారికి ఏడాది 12 వేల పెన్షన్ కూడా అమలు చేయాల్సి ఉందని,నిరుద్యోగ ఖాళీలన్నిటిక శేత పత్రం ప్రకటించాల్సి ఉందని వారు అన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చిందని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని ఆరు గ్యారంటీలో ఇంకా ఎన్నో హామీలు ఇచ్చి ఉందని వాటిని వెంటనే అమలు చేయాలని వారు అన్నారు.
అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని, ధరణి సమస్యను పూర్తిగా రద్దు చేయాలని, వాస్తవ సాగదారులందరికి రైతు భరోసా అందించాలని 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని కౌలు రైతులను గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్న విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుంప రాగవులు, కోర్స వెంకటేశు, చిన్న భద్రం, బయట సురేష్, మారుతి శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజేత ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసిన నల్ల చంద్ర స్వామి మాదిగ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :గత ముప్పై సంవత్సరాలుగా మాదిగ జాతీ, ఎస్సీ ఉపకులాల హక్కుల సాధన కోసం మాదిగ దండోరా (ఎమ్మార్పియస్ ) ఉద్యమాన్ని స్థాపించి అనేక కుల సంఘాలకు దిక్సూచిగా నిలిచి అనేక ఆత్మగౌరవ ఉద్యమాలు నిర్మించి గుండె జబ్బుల వికలాంగుల వృద్ధుల వితంతువుల అనాధ ల కోసం అనేక మానవీయ పోరాటాలు చేసినా గొప్ప మానవతావాది మాదిగ దండోర ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీం కోర్టు ద్వారా సాధించిన మాదిగల మహాత్ముడు మానవతావాది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ను హైదరాబాదులోని వారి నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ఈ సమాజంలో గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమానికి మద్దతు తెలిపి సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని ఎస్సీ లకు రిజర్వేషన్ ఫలాలు అందించుటలో మహనీయుడు డా,, బీఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ నాణానికి ఒక వైపు నిలిస్తే మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ లను అందరికి పంచేలా పోరాడి వర్గీకరణ సాధించి రిజర్వేషన్ నాణానికి మరో వైపు చిరస్థాయి గా నిలిచి పోతాడని ఎస్సీ కులాల లో చిట్ట చివరి వారికి కూడా రిజర్వేషన్ ఫలాలు అందేదాక మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ (యం ) మండలం నుండి జిల్లా ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మార్పియాస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ లతో పాటు జిల్లా లోని యం యస్ పీ, ఎమ్మార్పియస్, యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు,జిల్లా,రాష్ట్ర, జాతీయ నాయకులు
దుబ్బ రామకృష్ణ మాదిగ, మంద శంకర్ మాదిగ, ఇటికల దేవేందర్ మాదిగ,బోయ లింగ స్వామి మాదిగ,సందేల శ్రీను మాదిగ, ఇటుకల దేవేందర్ మాదిగ,కొమ్మనా బాల్ నర్సింహ్మా మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ,భూడిద జానీ మాదిగ,తంగెడపల్లి భిక్షపతి మాదిగ,కొల్లూరు హరీష్ మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ,మీసాల నర్సింహ్మా మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ చరవాణి కౌంటర్ వేలం ఖరారు...

- నాలుగోసారి నిర్వహించిన వేలం పాటలో 12,75,000 దక్కించుకున్న గుత్తేదారుడు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 16,**రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల మొబైల్ ఫోన్లను భద్రపరిచే కౌంటర్ నిర్వహణకు జరిగిన వేలం పాట ఇప్పటికే అనువార్య కారణాలతో మూడు సార్లు రద్దుకాగా నాలుగో సారి 12 లక్షల 75 వేలకు గుత్తేదారుడు దక్కించుకున్నారు. ఆలయ లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతి లేని కారణంతో సుదీర్ఘ ప్రాంతాల నుండి రామయ్య దర్శనంకు వచ్చే భక్తులు తమ చరవాణి లను ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌంటర్ వద్ద భద్రపరచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారన్న విషయం తెలిసిందే. పాత కాంట్రాక్టర్ కాల ముగియడంతో మరోసారి చరవాణి భద్ర పరిచేందుకు బహిరంగ వేలం ప్రకటించడంతో పట్టణానికి చెందిన ఒక గుత్తేదారుడు 12 లక్షల 35 వేలకి దక్కించుకోగా అనివార్య కారణాలతో ఆ గుత్తేదారుడికి ఆలయ అధికారులు సంబంధిత కాంట్రాక్టు ఇవ్వలేదని తెలుస్తుంది. దాన్ని రద్దు చేసి మరోసారి వేలంపాట నిర్వహించగా కేవలం 12 లక్షల 15వేలకే పాట పోగా దానిని కూడా రద్దుచేసి నాలుగో సారి వేలం నిర్వహించగా 12 లక్షల 75 వేల రూపాయలకు ఆలయంలోనే మరో కాంటాక్ట్ నిర్వహించే గుత్తేదారుడే చరవాణి కౌంటర్లు కూడా దక్కించుకున్నారని తెలుస్తుంది. మొదటిసారి నిర్వహించిన బహిరంగ వేలం ప్రకటనకు గుత్తి దారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మరల రెండోసారి నిర్వహించగా ఆలయ నిబంధనల ప్రకారం నిర్వహించిన బహిరంగ వేలం ప్రకటనతో వేలం పాటలో పాల్గొని అందరికంటే ఎక్కువగా 12 లక్షల 35 వేల రూపాయలకు పట్టణానికి చెందిన ఒక గుత్తేదారుడు టెండర్ను దక్కించుకొని రెండు లక్షల రూపాయల రుసుమును డిడి రూపంలో చెల్లించి మరో తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు నగదు రూపంలో ఆలయ అధికారులకు చెల్లించడానికి ఈవో కార్యాలయానికి వెళ్లిన సందర్భంలో ఆలయ అధికారులు నిబంధన ఉల్లంఘించి అట్టి వేలం ప్రకటనను రద్దు చేశారని ఈ విషయంపై సంబంధిత గుత్తేదారుడు కోర్టును ఆశ్రయించగా కేసు పెండింగ్లో ఉన్న నేపథ్యంలో నాలుగోసారి 12 లక్షల 75 వేల రూపాయలకు ప్రకటించిన వేలం పాటను గోప్యంగా ఆలయ అధికారులు ఉంచారని తెలుస్తుంది. ఇటీవల కాలంలో రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే పలు కాంట్రాక్టులు ఏదో ఒక వివాదంతో కోర్టులోకి వెళుతుండడంతో ఆలయ ప్రతిష్ట అంతకంతకు దిగజారుతుందని రామయ్య భక్తులు ఆవేదనని చెందుతున్నారు

## ప్రతిభ కలిగిన బాలికకు బహుమతి బహుకరణ

- సంతాపూర్ గ్రామం నుండి పదవ తరగతిలో ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి ఐదువేల బహుమానం
- గ్రామ యువ నాయకుడు సాజిత్ బహుకరణ
- పాల్గొన్న మాజీ సర్పంచ్ బీజారం అంజయ్య, ప్రభాకర్ రెడ్డి



**సి కే న్యూస్ : ఆగస్టు:** షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట మండలంలోని సంతాపూర్ గ్రామము నుండి కొత్తపేట జెడ్పి హైస్కూల్ లో పదవ తరగతి నుండి అధిక మార్కులు తెచ్చుకుంటే వారికి 5000 బహుమతిగా ఇస్తానని ఇంత ముందుకు ప్రకటించిన యువ నాయకుడు సాజిత్. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15 సందర్భంగా యువ నాయకుడు సాజిద్, శివ కుమార్ లు సంతాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రీ మహాలక్ష్మికి 5000 రూపాయలు బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు బీజారపు అంజయ్య, వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజు,శేఖర్, రాజలింగం, చంద్రమౌళి,శ్రీశైలం, కె నరేందర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, సురేష్ కుమార్, మహేష్, జావీద్, మచ్చందర్ గౌడ్, మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సూపర్డెంట్ రామకృష్ణకు ఘన సన్మానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఇతర ప్రాంతంలో ఉన్నత అవకాశాలు వచ్చినప్పటికీ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలోనే విధులు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణా ను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాగంటి సాయి సూర్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం అభినందినీయమని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఈ ప్రాంతంలో నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ నీ సన్మానించడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జీవించిన కాలంలో కూడా ఈ ప్రాంతంలోని కళాకారులను కవులను ప్రోత్సహిస్తూనే ఈ ప్రాంతంలో పనిచేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సి బాబురావు తో పాటు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# సింగరేణి మహిళా కళాశాలలో నూతనముగా ఏర్పాటు చేసిన ఆంగ్ల ప్రయోగశాల.

- ప్రారంభించిన సింగరేణి ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం,

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**
కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు ఇంగ్లీషు భాష నందు ప్రావీణ్యాన్ని పెంచుకొనుటకు వీలుగా ఏర్పాటు చేసిన ఆంగ్ల ప్రయోగశాలను సింగరేణి ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం,శుక్రవారమున ప్రారంభించారు.

ఈ సంధర్భముగా సింగరేణి ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, మాట్లాడుతూ ఈ నూతన ఆంగ్ల ప్రయోగశాల ద్వారా విద్యార్థులు ఇంగ్లిష్ పరిజ్ఞానాన్ని మరింత మెరుగుపర్చుకొనేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుంది అని, ప్రస్తుత కాలములో ఉన్నత విద్యా భ్యాసం మరియు ఉద్యోగ సాధన లో ఇంగ్లీషు భాష పై పట్టు సాధించటం మరియు అనర్గళముగా మాట్లాడటం చాలా ముఖ్యం అని అందులో అలా మన సింగరేణి విధ్యార్థినులు కూడా ఇంగ్లీషు బాష పై పట్టు సాధించాలానే ఉద్దేశం తో ప్రయోగశాలను సింగరేణి విద్యా సంస్థల్లోనూ ప్రవేశపెట్టాలనే ఉద్దేశం తో బెంగళూరుకు చెందిన తలియోలా ఇన్ఫోటెక్ సంస్థ వారిచే రూపొందించిన సాఫ్ట్ వేర్ తో సింగరేణి మహిళా కళాశాల నందు మొత్తం 13.55 లక్షల వ్యయంతో 20 నూతన కంప్యూటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగ పరచుకొని ఆంగ్ల బాషపై ప్రవీణ్యాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం, తో పాటు డైరక్టర్ (ఆపరేషన్స్) మరియు పా ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరక్టర్(పి,పి) జి.వేంకటేశ్వర రెడ్డి, డైరక్టర్(ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు, జిఎం(సిడిఎన్) ఎస్‌డిఎం. సుభాని, జిఎం(సెక్యూరిటీ)/జిఎం(పర్సనల్) ఐఆర్ %ఎ% పిఎం బిఆర్.ధీక్షితులు, జిఎం(ఎద్యుకేషన్) బెనెడిట్‌నికోలస్,జిఎం (సివిల్) టి.సూర్యనారాయణ, ఏజిఎఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, అధికారులు, ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## సుధ గాని అండమ్మ అనారోగ్యంతో మరణించడంతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి గారు ఆర్థిక సహాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** రహీంఖంపేటగ్రామములో %ఎతీం% పార్టీ నాయకురాలు సుధగాని అండమ్మ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి, బి ఆర్ ఎస్,రాష్ట్ర పార్టీ నాయకులు కోప్పుల హరిదీప్ రెడ్డి గారు 5000 రూపాయలు ఆర్థికసాయం అందించారు,వారి కుటుంబానికి గ్రామ. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దుంప సుజాత, గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,ఉపాధ్యక్షులు ఆవుల మల్లయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య,కర్రే అయిలయ్య,నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుంప పరశురాములు,గ్రామ నాయకులు కర్రే మల్లయ్య గారు పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించిన కౌన్సిలర్ పడిగెల రేణుక





**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 16:**భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో శుక్రవారం నాడు స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది మహిళలందరూ సామూహికంగా వరలక్ష్మీ వ్రతంలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ రకాలైన నైవేద్య ప్రసాదాలు పెట్టి మహిళలు అందరూ ఒక్కరికి ఒక్కరు వాయినాలు ఇచ్చుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకుంటారు లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి, సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు, దాన్యసంపద,పశు సంపద,గుణ సంపద,జ్ఞానసంపద,సంతానం, విద్య, ఆరోగ్యం మొదలైనవి ఎన్నో ఉన్నాయి భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మి దేవి ఈవ్రతాన్ని ఆచరించడానికి నియమాకాలు మడులు అవసరం లేదు నిచ్చలమైన భక్తి ఏకాగ్రచిత్తం ఉంటే చాలు.వరలక్ష్మి వ్రతం ఎంతో మంగళకరమైనది ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మీదేవి కృపకటాక్షాలు కలిగి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ముఖ్యంగా మహిళలు దీర్ఘకాలంగా సుమంగళిగా ఉంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో లావణ్య సుజాత అనసూయ మణెమ్మ రమణ లక్ష్మి నాగమణి స్రవంతి హరిత తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలి.

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఎస్ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేత.



**సి కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**మణుగూరు ఏరియా సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల ఏడవ తేదీ నాటికల్లా వేతనాలు చెల్లించే విధంగా కాంట్రాక్టలకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ శుక్రవారం నాడు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ పొగ్గుకొని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి రైల్వే కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలకు సంబంధించి చెల్లించడంలో ప్రతినెల జాప్యం జరుగుతోందని ఈ నెల కూడా 16వ తేదీ నాటికి వేతనాలు కాంటాక్ట్ కార్మికుల బ్యాంకు ఖాతాలలో జమ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ప్రతినెల ఐదవ తేదీ నాటికి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు సంబంధిత కాంట్రాక్టర్లు జమ చేయవలసి ఉండగా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు సింగరేణి యాజమాన్యం సంబంధిత డైరెక్టర్ పా సర్క్యులర్ ను అమలు చేయాలని చెల్లించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఏ మంగీలాల్,కె వెంకట్ నారాయణ, కే గురుమూర్తి, మాలోతు భావ్ సింగ్,తొగరు రామకృష్ణ, ఎం సాంబ, ఎం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ హామీతో సమ్మె విరమించిన కార్మికులు.

**కార్మికులకు అండగా నిలిచిన ఏఐటీయూసీ, సిఐటియు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 16,**భద్రాచలంలో గత నాలుగు రోజులుగా పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ ఆస్పత్రి శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ సిబ్బంది చేస్తున్న సమ్మె ఎట్టకేలకు శుక్రవారం విరమించారు. డాక్టర్ ముక్కంటి వెంకటేశ్వరరావు నేతృత్వంలో డాక్టర్ల బృందం, కాంట్రాక్టర్తో కలిసి కార్మికులతో. చర్చలు జరిపి కలెక్టర్ హామీతో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముక్కంటి మాట్లాడుతూ వారం రోజుల్లో రావాల్సిన మూడు నెలల వేతనానికి గానూ ఒక నెల వేతం శనివారం నాటికి వేస్తామని, మిగతావి కలెక్టర్ స్వయంగా వారం రోజుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు సంతృప్తి చెంది తాత్కాలికంగా సమ్మెను విరమించి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రెండు నెలల జీతం వారం రోజుల్లో రాకుంటే మళ్లీ సమ్మెకు దిగుతామని అన్నారు. అధికారులు స్పందించి కార్మికులకు ప్రతి నెలా జీతం ఇచ్చేలా చూడాలని కోరారు.

సమ్మెకు మద్దతు– కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు నాలుగు రోజుల పాటు ఏఐటియూసి, సిఐటియూ సంపూర్ణ ముద్దకు ప్రకటించింది.. కార్మికలతో కలిసి టెంట్ వద్ద కూర్చుని మద్దతు ప్రకటించారు. సాధనపల్లి సతీష్, కృష్ణయ్య, బాలనర్సారెడ్డి, గడ్డం స్వామి తదితరులు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

## కడుపు నొప్పి భరించలేక ఫ్యానుకు ఉరివేసుకొని మహిళ ఆత్మ హత్య





**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 17 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**మెదక్ జిల్లా మాసాయిపేట గ్రామానికి చెందిన జంగిటి స్వప్న వయసు 33. సంవత్సరాలు .భర్త శ్రీను . స్వప్న.వృత్తి గృహిణి కులం ముదిరాజ్ గత కొన్ని రోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతూ చికిత్స గురించి యశోద హాస్పిటల్ చూపించుకున్నప్పటికీ నయం కానందునపట్టి కి .కడుపునొప్పి బాధ.భరించలేక శుక్రవారం.నాడు 16 8 2024 నాడు ఉదయం 9:30 నుండి 10:00 గంటల సమయం మధ్యలో తన ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకోవడం వలన చనిపోయినది .తన తల్లి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు.

## టిఎంజెఎఫ్ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలి

- కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు వగ్గు సోమన్న



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 16:**
హైదరాబాద్ లోని ఆగస్టు 21న రవీంద్రభారతిలో జరిగే తెలంగాణ మాదిగ ,మాదిగ ఉప కులాల జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సోమన్న మాదిగ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుగుల నాగేందర్ ఆదేశాను సారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో నాలుగో స్తంభంగా జర్నలిజం ఎంత గొప్ప విషయం అనీ రాష్ట్ర నలుమూలల ఏ సంఘటన జరిగినా ప్రసార మాధ్యమాల ద్వారా సమాజానికి చేరవేయడంలో అత్యంత కీలక పాత్ర వహించేది జర్నలిస్టు లేననీ అదేవిధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతోపాటు ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రసార మాధ్యమాలే తోడ్పడుతున్నాయి ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారిదిగా పనిచేస్తుంది ఈ జర్నలిస్టులే అని నిత్యం మెరుగైన సమాజం కోసం పరితపించే జర్నలిస్టులు వారి జీవితాలు మాత్రం మెరుగుపడటం లేదని ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల బ్రతుకులు మాత్రం మారడం లేదని నిత్యం సమస్యల వలయంలో చిక్కుకొని మెరుగైన సమాజం కోసం వార్తలు రాస్తూనే ఉండేవారు జర్నలిస్టులని, సమాజంలో జరుగుతున్న అక్రమాలు అవినీతిపై వార్తలు రాస్తే జర్నలిస్టులపై అక్రమార్కులు కొంతమంది దాడులు, బెదిరింపులు జరుగుతున్నాయని, అందులో దళిత జర్నలిస్టులపై ఎక్కువగా జరుగుతున్నాయని , రాష్ట్రంలో ఎన్నో జర్నలిస్టు సంఘాలు ఉన్నప్పటికీ ఆయా జర్నలిస్టు సంఘాల్లో ఉన్న మాదిగ ఇతర దళిత జర్నలిస్టులపై బెదిరింపులు దాడులు జరిగితే ఆయా సంఘాల నాయకులు నోరు మెదిపిన పాపాన పోలేదు అని అందుకే తమ హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం పుట్టుకొచ్చింది తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం అని సమాజంలో ఇప్పటికీ దళిత జర్నలిస్టుల పట్ల వివక్షత కొనసాగుతోందని. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం కేటాయించడంతోపాటు చిన్న పత్రికలు అనే తారతమ్యం లేకుండా జర్నలిస్టు అనే ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇట్టి మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఇంకా ఎందరో వివిధ శాఖల మంత్రులు దళిత ఎమ్మెల్యేలు ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తో పాటు మాదిగ ఉద్యమ రథసారథులు ముఖ్యులు హాజరవుతున్నారని మాదిగ, మాదిగ ఉపకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు టిఎంజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వస్కుల రామయ్య జిల్లా కార్యదర్శిలు మీసాల నాగయ్య రాం సైదులు జిల్లా కార్యవర్గ సభ్యులు చిలక సైదులు పిడమర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షం పడిందంటే చాలు ఇండ్లలోకి చేరుతున్న నీరు





**సికె న్యూస్ :**మున్సిపల్ అధికారులారా కొంచెం ఇక్కడ చూడండి
షాద్ నగర్ పట్టణ 18 వ వార్డులో ఈ దుస్థితి
షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డులో వర్షం పడిందంటే చాలు రోడ్ల పైన నీరు ఉప్పొంగి ఇళ్లలోకి చేరుతూ ఇంట్లో ఉన్నవారు బయటకు రావాలంటేనే కష్టమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మేల్కొని ఈ సమస్య పరిష్కారం దిశగా ఏవైనా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసుడైన జంగయ్య కోరుతున్నారు. ప్రతిసారి వర్షం పడినప్పుడల్లా ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఈ సమస్య పరిష్కారం దిశగా ఎవరు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకొని మా కాలనీని ఈ సమస్య నుండి దూరం చేస్తారని ఆయన వేడుకుంటున్నారు. ఇలా నీరు రోడ్లపై నిలుస్తూ ఉండడం వల్ల కాలనీవాసుల ఆరోగ్యం పాడవుతుందని తద్వారా దావఖానాల్లో వేల రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరం వస్తుందని ఇప్పటికైనా అధికారులు తొందరగా స్పందించి ఈ సమస్యకు ముగింపు పలకాలని కోరుతున్నారు.

## ఆర్జి కర్ మెడికల్ కాలేజ్ పీజీ విద్యార్థి హత్యకు నిరసనగా వైద్య సేవలు ఉపసంహరణ: డాక్టర్ చినుకని శివప్రసాద్

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఆగస్టు 16:**
కోల్కత్తాలో ఇటీవల రాత్రి డ్యూటీలో ఉన్న ఆర్జీక మెడికల్ కాలేజీలో పీజీ విద్యార్థుల హాస్పిటల్లో దారుణంగా అత్యాచారం చేసి దారుణ సంఘటన మొత్తం వైద్య వర్గాన్ని దేశాన్ని దిగ్భ్రాంతి చెందిన విషయంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 17 ఆగస్టు 24 శనివారం ఉదయం 18 ఆగస్టు 2004 ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పడవలసిన ద్వారా దేశవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చింది అందుగ్గాను తెలంగాణ రాష్ట్ర హెూమియోపతి డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్ మద్దతు తెలియజేసి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని హెూమియో వైద్య సేవలను నిలిపివేయాలని కోరారు.



# మీ అందరి అభిమానానికి కృతజ్ఞతలు

- తాహసిల్దార్ మంగ నాయక్
- తాహసిల్దార్ మంగాను సన్మానించిన పోతబత్తిని అరుణ
- వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఆగస్టు 16** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల తాహసిల్దార్ మంగను హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోతబత్తిన అరుణ శాలువాతో శుక్రవారం కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ శాఖ పరంగా అత్యుత్తమ సేవలు అందించిన తాహసిల్దార్ మంగ ఉత్తమ అధికారిని పురస్కారం అందుకోవడం అభినందనీయమని ఆమె సేవలను కొనియాడారు. తాహసిల్దార్ మంగ మాట్లాడుతూ మీ అందరి అభిమానానికి కృతజ్ఞతురాలను ఇప్పుడు నా విధి నిర్వహణలో ఎంతోమందికి మండల కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఇప్పటివరకు చేసిన విధంగానే భవిష్యత్తులో కూడా అనేక వర్గాల ప్రజలకు కులమత బేధాలు లేకుండా మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నేను మరియు కార్యాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ఐ జానీ భాష జూనియర్ అసిస్టెంట్ మోహన్ కుమార్ ఉపేందర్ అప్పయ్య అజిత్ రికార్డు అసిస్టెంట్ సతీష్ చెన్నయ్య , వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా మరియు కార్యాలయ సిబ్బంది సబ్ ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



**పెబ్బేరు ఆగస్టు16 (సీ కే న్యూస్)**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కించపరుస్తూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాస్ చంద్రబోస్ చౌరస్తా వద్ద శుక్రవారం కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే.. బీఆర్ఎస్ నేత కేటీఆర్ కించపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. మహిళలను అవమానించేలా మాట్లాడడంపై మండిపడ్డారు. మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,గంధం రాజశేఖర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బుర్రమోని రాములు యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, షకీల్, దయాకర్ రెడ్డి, శివ సాయి, దాబా సత్తి, నరసింహ నాయుడు,రాము,శివ,నరసింహా నాయుడు,నరసింహ గౌడ్,సాయి గౌడ్,కౌన్సిలర్ అక్కమ్మ,భారతి గౌడ్,బొజ్జలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లకు ఎన్టీఆర్ టెస్ట్ ద్వారా కోటి రూపాయలు ఇచ్చిన నారా భువనేశ్వరి...

**సికె న్యూస్ :**రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా 100 అన్నా క్యాంటీన్లను చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించడం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు విజయవాడలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పేదల కోసమే ఎప్పుడూ ఆలోచిస్తారని ఆయన తెలిపారు ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లా గుడివాడలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నా క్యాంటీన్ ప్రారంభించడం శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం శుభపరిణామం అని ఆయన అన్నారు జగన్ ఐదేళ్ల పాలల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పేదవాళ్ల కోసం ప్రారంభించి ఐదు రూపాయలకు భోజనము టిఫిన్ అందించిన చరిత్ర చంద్రబాబుకి దక్కిందన్నారు పేదల కోసం ప్రారంభించిన అన్నా క్యాంటీన్లను జగన్ ముఖ్యమంత్రి అవ్వటంతో నే 10 కోట్ల రూపాయలతో చంద్రబాబు నిర్మించిన ప్రజావేదికను దుర్మార్గంగా జగన్ కూల్చివేయటం పేదల కోసం ప్రారంభించిన అన్న క్యాంటీన్లను శాశ్వతంగా మూసివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా జగన్ పై విమర్శల వర్షం కురిసింది చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతోనే రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం శుభపరిణామం అన్నారు పేదల ఆకలి తెచ్చే మహోత్తర గొప్ప కార్యక్రమాన్ని ఎన్టీఆర్ మెమోనల్ టెస్ట్ తరపున ఆంధ్రప్రదేశ్లో అన్న క్యాంటీన్లకు పూర్వవైభం 100 అన్న క్యాంటీన్లలో ప్రభుత్వం ప్రారంభించడం శుభపరిణామం అని ఈ అన్నా క్యాంటీన్లకు ఎన్టీఆర్ ట్రస్ట్ నుండి కోటి రూపాయలు విరాళాన్ని శ్రీమతి నారా భువనేశ్వరి ఇవ్వడం పట్ల రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు ఆంధ్రప్రదేశ్లో అన్నా క్యాంటీన్లో తెరవడంతో పూర్వ వైభవం చంద్రన్న తీసుకురావడం హర్షనీయమన్నారు జానెడు పొట్ట కోసం కడుపునిండా నిండా తిండి పెట్టాలని చంద్రబాబు ఆలోచనని ఆయన తెలిపారు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తొలిసారి అన్న అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన గుర్తు చేశారు జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అన్న క్యాంటీన్ మూసి వేయడం పేదల కడుపు కొట్టినట్టు కాదా అని ఆయన ప్రశ్నించారు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం రాగానే అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం పట్ల రాష్ట్ర ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబు భువనేశ్వర్లకు జై జైలు పలుకుతున్నారని ఆయన తెలిపారు మంగళగిరి నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం మంగళగిరి శాసనసభ్యుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్ నారా లోకేష్ చేతుల మీదుగా నులకపేట మంగళగిరి పట్టణంలో అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం పట్ల మంగళగిరి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జోగి రమేష్ కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలు పొట్టలో నుంచి పాములు బయటకు వచ్చినట్టు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని ఆయన తెలిపారు అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలబడతామని 2019 కి ముందు ఊరంతా తిరిగి ఎన్నికల ప్రచారంలో చెప్పిన జగన్ వైసీపీ నేతలు అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ భూములను స్వాహా చేసుకున్నారని ఆయన విమర్శించారు

# ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను చెప్పడం చేయండి..

- ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప



**ఎమ్మిగనూరు టౌన్, సికె న్యూస్ :**విశాఖపట్నంలో సెప్టెంబర్ ఒకటే రెండు మూడు తేదీల్లో జరగబోయే ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప పేర్కొన్నారు.

ఎమ్మిగనూరు పట్టణం లో స్థానిక సిపిఐ కార్యాలయంలో గురువారం తాలూకా అధ్యక్షుడు వీరేష్ అధ్యక్షతన ఏఐటీయూసీ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వాణిజ్య రాజధాని ముంబై నగరంలో 1920 అక్టోబర్ 31న అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) ఆవిర్భవించిందనీ. బ్రిటిష్ సామ్రాజవాదులను దేశ పొలిమేరల నుండి తరిమి కొట్టి స్వాతంత్ర సంఘమానికి రక్త మాంసాలు సమకూర్చడంలో కార్మిక వర్గాన్ని ఏకంచేసి ఐక్యంగా నడపడానికి ఏర్పడినటువంటి మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ అని ఆయన తెలిపారు. 2023 డిసెంబర్ 8 నుండి 2024 జనవరి 22 వరకు దాదాపు 42 రోజులకు 1,6, అంగన్వాడీలు డిసెంబర్ 22 నుండి జనవరి 8 వరకు 45 వేల మంది మున్సిపల్ కార్మికులు విరోచక పోరాటం సాగించారని, ప్రభుత్వం నిర్బంధాలను ఏ స్మాల్ కలదని సమ్మె చేశారని ఈ సమయంలో ఏఐటీయూసీ క్రియాశీలక పాత్ర పోషించడం జరిగిందని వారు తెలిపారు. ఇంతటి చరిత్ర పోరాట వారసత్వం కలిగిన ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు 2024 సెప్టెంబర్ ఒకటి రెండు మూడు తేదీలలో రాష్ట్ర ఆర్థిక రాజధాని సంఘటిత కార్మిక వర్గం కేంద్రమైన విశాఖపట్నంలో జరుగుతున్నాయని ఈ సమ్మేళనాలకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కేంద్ర పాలిత రాష్ట్రాల నుండి 500 మంది ప్రజాప్రతినిధుల హాజరవుతున్నారని వారు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఎల్పిజి విధానాలు అమలు జరుపుతున్న ఫలితంగా కార్పొరేట్ బడా శ్రామిక వర్గం రాజమలుతుందని పని భద్రత కరువైంది త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలన్నీ చొట్ట బండలై పోతున్నాయని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రోజు వారి కూలి విధానాలు అతి కర్షకంగా అమలు జరుగుతున్నాయని మెరుగైన వేతనాలు పెన్షన్ విద్యా వైద్య సౌకర్యాలు మృగమైపోతున్నాయి కోట్లాదిమంది అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ స్కీం ఉద్యోగులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని సంఘం పెట్టుకునే హక్కు తిరస్కరించబడింది సమ్మె హక్కు కాలు రాయబడిందని 73వ షెడ్యూల్ ఎంప్లాయిస్మెంట్లో గత పది సంవత్సరాలుగా వేతనాలు పెంచడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశీ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా ఆధునిక దేవాలయాలుగా కీర్తించబడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ధ్వంసం చేస్తున్నారని ప్రైవేట్ కార్పొరేట్ బడా పారిశ్రామిక వేతలకు వీటిని అప్పుగిస్తున్నారని బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ టెలికం రైల్వే అన్నిటిలో విదేశీయ పెట్టుబడులు ఆహ్వానిస్తున్నారని ఇలాంటి తరుణంలో కార్మికులు సంఘటితరంగా పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ సమితి సమ్మేళనాల పోస్టర్లు విడుదల. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి కె. తిమ్మగురుడు, విద్యుత్ మీటర్ రీడర్స్ నాయకులు నరసింహులు, వీరాంజిగౌడ్ దాదావలి వీరేష్,లక్ష్మన్న,నాయుడు, వీరేష్,కాజా, విజయ్, వీరేంద్ర,శివ,మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గో ఇండియా ట్రస్ట్ ద్వారా పిల్లలకు బహుమతులు









**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(సి కె న్యూస్) ఆగష్టు 16:** చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో గో ఇండియా ట్రస్ట్ వారు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లల్లోని ఆట పాటల పట్ల శ్రద్ధను నైపుణ్యతను వెలికి తీయాలని ఉద్దేశముతో క్రీడాపోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కబడ్డీ వాలీబాల్ రన్నింగ్ షిప్పింగ్ మొదలైన ఆటలు ఆడించారు. అందులో విజేతలుగా నిలిచిన వారికి సాయంకాలం కొత్తగూడెం మున్సిపల్ ఆఫీస్ లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శ్రీవాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ట్యూషన్ నిర్వాహకులు మరియు జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంజ రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం గురించి పిల్లలకు వివరిస్తూ ఎందరో మహానుభావుల యొక్క త్యాగాల ఫలితంగా ఈరోజు మనమంతా స్వేచ్ఛగా సంతోషంగా జీవిస్తున్నామని భారత దేశ పౌరులు గా ఉన్నందుకు మనమెంతో గర్వపడాలని తెలిపారు. అంతేకాకుండా గో ఇండియా ట్రస్ట్ ద్వారా గత సంవత్సరము నుండి ప్రతిరోజు సాయంకాలం సుమారు యాభై మందికి పైగా పిల్లలకు ఉచిత ట్యూషన్ మరియు ఉచిత భోజనం సదుపాయాలను అందించడం విశేషం.

ప్రతినెలా మూడు వేల రూ.లు సహాయం ప్రకటించిన గ్రామ పెద్దలు సంద్రు విజయ్, సంద్రు భాస్కర్

జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు గో ఇండియా ట్రస్ట్ ద్వారా ట్యూషన్ నిర్వహిస్తున్న కుంజ రామకృష్ణ దంపతులు గత కొన్నేళ్లుగా చేస్తున్న కార్యక్రమాలకు అభినందిస్తూ గ్రామ పెద్దలైన సంద్రు విజయ్ గారి సహోదరుడైన సంద్రు భాస్కర్ మరియు విజయనిర్మల గార్ల దంపతుల కుమారుడు కేశవ్ గారి జ్ఞాపకంగా మద్దుకూరులో నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటరుకి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా వారు ఉన్నంతకాలం ప్రతి నెలా 3000 రూపాయల సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమణ, జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుంజ రామకృష్ణ (జడ్సన్) కృష్ణవేణి దంపతులు మరియు పద్దం నాగరాజు పాల్గొన్నారుమణి, పద్దం సురేష్ మల్లిక మరియు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఉద్యమ నేత కు దక్కిన గౌరవం

- ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం ఎంపిక పట్ల హర్షం
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు గట్టు సుధాకర్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి శ్రీనివాస్ ఆగస్టు 16:**తెలంగాణ ఉద్యమ నేత,జేఏసీ రాష్ట్ర కన్వీనర్,తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిన ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎంపిక కావడం పట్ల,తెలంగాణ ఉద్యమకారుడికి దక్కిన గౌరవ మని ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం కు గట్టు సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రొఫెసర్ కోదండరాం కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ద్వార అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ద్వార విజ్ఞప్తి చేస్తు తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కూడా వెంటనే అమలు చేయాలని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**యాదాద్రి యాదగిరిగుట్ట సీకే న్యూస్ ఆగస్టు 16:** ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం చేసిన అర్చకులు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. బీఆర్ఎస్ నేతలు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# కొత్త మద్యం పాలసీ...

ఏపీలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళం పాడాలనే నిర్ణయానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చినట్టు కనిపిస్తోంది. ప్రైవేట్ దుకాణాలనను అక్టోబర్ నుంచి వచ్చే కొత్త మద్యం పాలసీలో ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఏపీలో గత ఐదేళ్లుగా రకరకాల బ్రాండ్లను ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయించినా జనం మరో దారి లేక వాటినే కొనుగోలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రెట్లు ధరలు పెంచిన ప్రభుత్వం మద్యం తయారీదారుల్ని తన దారిలోకి తెచ్చుకోడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగించింది. ఈ క్రమంలో మద్యం మీద కళ్లు చెదిరే ఆదాయం కూడా ప్రభుత్వానికి వచ్చింది. మద్యం డిస్టిలరీలు, అమ్మకాలు, నగదు చెల్లింపులు మాత్రమే చేసినా ప్రభుత్వానికి ఏటా రూ.36వేల కోట్ల ఆదాయం వచ్చింది. 2018-19 నాటికి ఈ ఆదాయం రూ.18వేల కోట్లు మాత్రమే ఉండేది. కేవలం ధరల ఆధారంగానే మద్యం అమ్మకాలు జరిగినా జనం జేబులు ఖాళీ చేసుకుంటూ నాసిరకం మద్యాన్ని విధిలేని పరిస్థితుల్లో కొనుగోలు చేసేవారు. 2019 నాటికి రూ.100లోపు ధర ఉన్న ఐఎంఎఫ్ఎల్ మద్యం ధర దాదాపు రెట్టింపు అయ్యింది. పాపులర్ బ్రాండ్లు మొత్తం కనుమరుగై పోయాయి. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం మద్యం ధరల్ని గాడిన పెడుతుందని భావిస్తే మళ్లీ ప్రైవేట్ దుకాణాలను తెచ్చేందుకు ఉత్సాహం చూపడం పలు అనుమానాలకు తావిస్తోంది. మద్యం ధరల్ని గణనీయంగా తగ్గిస్తామనే ప్రకటన ప్రజలకు ఊరటనిచ్చినా ప్రైవేట్ దుకాణాలతో లాభం ఎవరికనే సందేహాలు లేకపోలేదుమద్యం తయారీ మొదలు విక్రయాల వరకు ప్రతి పైసాకు నాలుగైదు రెట్లు లాభాలు ఉండటాయి. దీంతో కొత్త మద్యం పాలసీపై లిక్కర్ సిండికేట్లు కన్నేశాయి. ఐదేళ్లుగా మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం చాలా వరకు ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రభుత్వం విక్రయించిన మద్యం నాణ్యత, ధరలపై ఎన్ని విమర్శలు ఉన్నా మద్యం ద్వారా లభించిన ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త లిక్కర్ పాలసీ ప్రవేశ పెడుతుందనే వార్తల నేపథ్యంలో లిక్కర్ సిండికేట్లు జోరుగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే ప్రైవేట్ దుకాణాల ఏర్పాటులో అవి సక్సెస్ అయ్యాయి. వీలైనన్ని మద్యం దుకాణాలను దక్కించుకోడానికి సిండికేట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వమే నేరుగా మద్యాన్ని విక్రయించడంతో ఆదాయాన్ని కోల్పోయిన వ్యాపారులు, రాజకీయ నాయకులు, డిస్టిలరీలు కుమ్మక్కై కొత్త పాలసీని ప్రభావితం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏపీలో మద్యం విక్రయాలను మించిన ఆదాయ మార్గం ప్రభుత్వానికి మరొకటి లేదు. ఏటా రూ.36వేల కోట్ల రుపాయల ఆదాయం ఖజానాకు లభిస్తోంది. ఇందులో నాలుగో వంతు ఉత్పాదక వ్యయంగా పోయినా దాదాపు రూ.27వేల కోట్ల రుపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంగా లభించేది. 2019కు ముందు మద్యం ద్వారా ప్రభుత్వానికి సమకూరిన ఆదాయంలో మద్యం దుకాణాలు కూడా భారీగానే లాభపడ్డాయి.

ఐదేళ్ల క్రితం వైసీపీ సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే మద్యం ధరల్ని గణనీయంగా పెంచేసింది. 2019 ధరలకు రెండు రెట్లు ధరలు పెంచడంతో వినియోగదారులు ఇతర మార్గాలను అన్వేషించారు. పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా అక్రమ మద్యం రవాణా అయ్యేది. అక్రమ రవాణా నిరోధంతో పాటు నాటుసారా తయారీని అరికట్టడానికి సెబ్ పేరిట ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇవేమి ప్రభుత్వం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఫలితంగా మద్యం ధరల్ని కొంత తగ్గించారు. అయితే నాణ్యత విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. 2019కు ముందు మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో చాలా భాగం రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లిపోయేది. మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టడం ద్వారా రాష్ట్రానికి మేలు జరిగింది. గతంలో మద్యం తయారీ దారులు, విక్రయదారులు, లీజుదారులు, రాజకీయ నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం దుకాణాలను తమ గుప్పెట్లో పెట్టుకునే వారు. 2019 నుంచి వీటికి అడ్డుకట్ట పడింది. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలో లాభనష్టాలు రెండూ ఉన్నాయి. ప్రభుత్వమే నేరుగా మద్యం విక్రయించే విధానం చాలా కాలం క్రితమే ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో ఉంది. ఢిల్లీలో ఇటీవల లిక్కర్ పాలసీ స్కామ్ రాకముందు వరకు సమర్థవంతంగా ప్రభుత్వ దుకాణాల వ్యవస్థ నడిచేది. దీని వల్ల కల్తీ మద్యం, నాసిరకం విక్రయాలకు అవకాశం ఉండేది కాదు. ఏపీలో కూడా ఈ తరహా దుకాణాలను ప్రవేశపెట్టిన మరో పద్ధతిలో అక్రమాలు జరిగాయి. పూర్తిగా నగదుతోనే మద్యం విక్రయించడం, కొన్ని బ్రాండ్లను మాత్రమే అనుమతించడం ద్వారా కావాల్సిన వారికి మాత్రమే మద్యం అమ్ముకునే అవకాశం కల్పించారు. కొత్త మద్యం పాలసీ రూపకల్పన నేపథ్యంలో లిక్కర్ సిండికేట్ల ఒత్తిళ్లకు తలొగ్గితే చంద్రబాబు ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉంది. మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోవడానికి కారణమయ్యారనే నిందను మోయాల్సి రావచ్చు. సాధారణంగా ఏ ఆహార ఉత్పత్తినైనా తయారీదారుడే స్వయంగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది. కేవలం మద్యం తయారీకి మాత్రమే వారికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. విక్రయాలను మాత్రమే ప్రభుత్వమే నిర్వహిస్తుంది. డిస్టిలరీలు తయారు చేసిన మద్యాన్ని బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా దుకాణాలకు సరఫరా చేసేవారు. ఉత్పాదక వ్యయం కంటే 100 నుంచి 200శాతం అదనంగా పన్నులు వేసి బ్రాండ్లను బట్టి నాణ్యత ఆధారంగా మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో గరిష్టంగా 8శాతం వరకు దుకాణాలకు కమిషన్‌గా వెళ్లేది. గతంలో 2019 వరకు వేలం పాట ద్వారా నిర్దిష్ట కాలపరిమితికి దుకాణాలను కేటాయించే వారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. 2018-19లో దాదాపు రూ.16-18వేల కోట్లుగా ఉన్న మద్యం ఆదాయం ఐదేళ్లలో రూ.36వేల కోట్లకు చేరింది. ఇందులో ఉత్పాదక వ్యయం, కమిషన్లు పోగా ప్రభుత్వానికి భారీగానే ఆదాయం సమకూరింది. అయితే డిస్టిలరీను గత ప్రభుత్వంలో పెద్దలు చేజిక్కించుకుని భారీగా లాభపడ్డారనే విమర్శలు ఉన్నాయి. మద్యం వ్యాపారాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న రాజకీయ నాయకులు కూడా ఒత్తిళ్లను తట్టుకోలేక వ్యాపారాల నుంచి పక్కకు తప్పుకున్నారని ప్రచారం జరిగింది.

2019 వరకు అందుబాటులో ఉన్న బ్రాండ్ల స్థానంలో రకరకాల కొత్త ఉత్పత్తులు అమ్మకాలకు వచ్చాయి. జనం తాము కోరుకున్న మద్యాన్ని కాకుండా ప్రభుత్వం విక్రయించిన దానిని మాత్రమే కొనే పరిస్థితి కల్పించారు. వైసీపీ ఓటమికి ఇదే ప్రధాన కారణమైంది. మద్యం ధరలు భారీగా పెరగడం, నాసిరకం బ్రాండ్లను విక్రయించడంతో ప్రజల్లో విస్తృత చర్చ జరిగింది. సాధారణంగా ఏ ఉత్పత్తినైనా ఎంత ధరకు విక్రయించాలనేది తయారీదారుడే నిర్ణయిస్తాడు. మద్యం మాత్రం ఏ బ్రాండ్ ఎంతకు అమ్మాలనేది ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ నిర్ణయిస్తుంది. దీని చట్టబద్ధతపై కూడా సందేహాలున్నాయి. మద్యం నాణ్యతను, రసాయినిక ప్రమాణాలను నిర్ణయించే అధికారం మాత్రమే ప్రభుత్వ కమిటీలకు ఉండగా ధరలను కూడా వారే నిర్ణయించే పరిస్థితి చాలా కాలంగా ఉంది. మద్యం ఆదాయం ప్రభుత్వానికి వస్తుండటంతో దీనిని ప్రశ్నించిన వారు కూడా లేరు. మద్యం విక్రయాలను గతంలో మాదిరి దుకాణాలకు అప్పగిస్తే దాంట్లో భారీగా అక్రమాలు జరిగే అవకాశం ఉంటుంది. మద్యం దుకాణాలు-రాజకీయ నాయకులు- డిస్టిలరీలు కుమ్మక్కవుతాయి. దుకాణాలకు మద్యం విక్రయాలతో వచ్చే 8శాతం కమిషన్‌లోనే షాపుల అద్దెలు, సిబ్బంది జీతాలు, ఎక్సైజ్ సిబ్బందికి మామూళ్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఏ మాత్రం లాభదాయకం కాకపోయినా మద్యం సిండికేట్లు దుకాణాలు కావాలని ఒత్తిళ్లు పెంచడం వెనుక పెద్ద దందా ఉంటుంది. డిస్టిలరీలు బేవరేజీస్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి సరఫరా చేసే మద్యంతో పాటు నేరుగా దుకాణాలకు సరఫరా చేస్తుంటాయి. మద్యాన్ని 20-30శాతం కల్తీ చేయడం ద్వారా లాభాలను పెంచుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రాంతాల వారీగా మద్యం దుకాణాలను దక్కించుకునే వారు బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు పెంచుకుంటారు. ఇదంతా ఓ దోపిడీ చైన్‌గా మారుతుంది. మద్యం రిటైల్ వ్యాపారంలో ప్రభుత్వం ఉండటం వల్ల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. అదే సమయంలో అన్ని బ్రాండ్లను అందుబాటులో ఉంచితే ఏ బ్రాండ్‌ను కొనుగోలు చేయాలనే విచక్షణ వినియోగదారుడికి లభిస్తుంది. ఫలితంగా నాణ్యత విషయంలో కూడా కంపెనీలు రాజీపడకుండా ఉంటాయి. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా కొన్ని బ్రాండ్ల లభ్యతే అధికంగా ఉంటుంది. బ్రాండ్లను ఎంచుకునే స్వేచ్ఛ వినియోగదారుడికి ఉండదు. గతంలో పాపులర్ బ్రాండ్ల విక్రయాలు ఎక్కువగా జరిగేవి. ప్రభుత్వ మద్యం దుకాణాలతో ఈ సమస్య పరిష్కారం కాకపోగా దుకాణాల ముందు క్యూలైన్లలో పడిగాపులు పడే పరిస్థితి కల్పించారు. ప్రభుత్వానికి మద్యం నాణ్యతను నిర్ధారించడం, నాణ్యతా ప్రమాణాలను పాటించేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత మాత్రమే ఉంటుంది. అయా డిస్టిలరీలు ఇచ్చే ఇథనాల్ ఫార్ములా ఆధారంగా వాటికి అనుమతులు, ధరలను నిర్ణయిస్తుంటాయి. గత కొన్నేళ్లుగా కమిటీల పేరుతో లిక్కర్ డిస్టిలరీలను లొంగదీసుకోవడంపైనే ప్రభుత్వాలు దృష్టి సారించాయి. మద్యం తయారీ, నాణ్యత, కొత్త బ్రాండ్లకు అనుమతించే విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి. దీంతో డిస్టిలరీలు ప్రభుత్వ పెద్దలు పెట్టే కండిషన్లకు తలొగ్గుతున్నారు. అన్ని బ్రాండ్లను అనుమతించి, కోరుకున్న బ్రాండ్ ఎంచుకునే స్వేచ్ఛ మద్యం సేవించే వారికి ఇస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయనే వాదన ఉంది. లిక్కర్ మార్ట్‌ల సంఖ్యను పెంచడం ద్వారా ప్రభుత్వ వ్యాపారాన్ని పెంచుకోవచ్చనే సూచనలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల నిర్వహణ విధుల్లో గ్రామ, వార్డు సచివాలయాల్లో అదనంగా ఉన్న సిబ్బందిని వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది గతంలో మద్యం దుకాణాల్లో పనిచేసిన వారు కావడంతో ఐదేళ్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.

# స్కూల్ పిల్లలకు లంచ్ లో ఈ పదార్థాలు పెట్టొద్దట..

## ఇన్ స్టంట్ నూడుల్స్ తో అనారోగ్య సమస్యలు

## స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలను దూరం పెట్టాల్సిందే

## తాజా పండ్లు, కూరగాయలకు లంచ్ బాక్సులో చోటివ్వాలి

## పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేయాలంటున్న నిపుణులు



వేసవి సెలవులు ముగిశాయి.. స్కూళ్లు తెరుచుకుని పదిహేను రోజులు కావొస్తున్నా ఇప్పుడిప్పుడే క్లాస్ రూంలు నిండుగా కనిపిస్తున్నాయి. భుజాన బ్యాగు, చేతిలో లంచ్ బాస్కెట్లతో పిల్లలు స్కూళ్లకు వెళుతున్నారు. మరి ఆ లంచ్ బాక్సుల్లో ఏం పెడుతున్నారు.. పిల్లలకు ఇష్టమనో లేక వంటింట్లో హడావుడి వల్లో ఫాస్ట్ ఫుడ్ పెడితే మాత్రం పిల్లలను చేజేతులా అనారోగ్యాల పాలు చేస్తున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూడుల్స్, స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలు, రాత్రిపూట మిగిలిన ఆహారం వేడి చేసి పెట్టడం లాంటివి మీ పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అంటున్నారు. ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇష్టపడని పిల్లలు ఉండరనడంలో అతిశయోక్తి లేదు.. అయితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇన్ స్టంట్ నూడిల్స్ లో చాలావరకు కాలరీస్, ఫైబర్, సోడియం సహా పలు రకాల మైక్రోన్యూట్రియెంట్లు తక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పైగా తరచూ నూడుల్స్ తినడం వల్ల గుండె, కిడ్నీలకు సంబంధించిన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. ఇక నూనెలో బాగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలు.. ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ నగ్గెట్స్ వంటివి పొట్టలోని పేగుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయట. వీటితో పిల్లలు లావయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ తో లంచ్ బాక్స్ సిద్ధం చేయాలని సూచిస్తున్నారు. పిల్లలు కోరుకునే రుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని అంటున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లతో నిండిన శాండ్ విచ్, పాన్ కేకులు, ఇడ్లీలకు లంచ్ బాక్సుల్లో చోటివ్వాలని సలహా ఇస్తున్నారు.

# మీ పిల్లలు ఊరికే కోపగించుకుంటున్నారా.. అయితే బీపీ కావచ్చు.. చెక్ చేయండి

ప్రపంచంలో అధిక రక్తపోటు సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇది ఇప్పుడు చిన్నారులకూ వ్యాప్తిస్తుండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3% నుంచి 6% మంది పిల్లలు కౌమారదశలో అధిక రక్తపోటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంతే కాకుండా స్థూలకాయం కారణంగా పిల్లలు, యుక్తవయస్కుల్లో చాలా సందర్భాలలో అధిక రక్తపోటు సమస్య కనిపిస్తోంది. 12 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అసాధారణ హృదయ స్పందన, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లోపించడం కూడా కారణమని, కాబట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని అంటున్నారు.



**కారణాలు**

జీవనశైలిలో మార్పులు

ఊబకాయం, అధిక శరీర ద్రవ్యరాశి సూచిక లేదా %దీవీ×

ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లేకపోవడం

పిజ్జా, బర్గర్లు, కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) అధిక రక్తపోటును కలిగిస్తాయి

మొబైల్ వినియోగం టీనేజర్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది

కొందరిలో ఒత్తిడి వల్ల తాత్కాలికంగా వస్తుంది

కొన్ని అధిక రక్తపోటు అనేది బ్రెయిన్ స్ట్రోక్‌కి కూడా దారి తీస్తుందని వైద్యులు చెబుతున్నారు.

అధిక రక్తపోటును నివారించే మార్గాలు

ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం

మెదడుకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం

అప్రమత్తంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం

పిల్లలు యుక్తవయసులో తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండడం

అసాధారణ హృదయ స్పందన రేటు, తలనొప్పి, శ్వాస సమస్యల కోసం వైద్యుడిని సంప్రదించాలి.

సమయానికి తినడం

ఆహారంలో కూరగాయలు చేర్చుకోవడం

ఎక్కువ ఉప్పును నివారించడం

# ఈ ఐదు శరీర భాగాల్లో వాపు కనిపిస్తే దేనికి సంకేతమో తెలుసా...!

## అప్పుడప్పుడు శరీర భాగాల్లో వాపు

## తొడలు, పిక్కలు, మడమలు, చేతివేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే డేంజర్

## లివర్ సిర్రోసిస్ కు సంకేతాలంటున్న వైద్య నిపుణులు

## ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదని వెల్లడి

మానవ దేహం అనేక సంక్లిష్ట వ్యవస్థల సమాహారం. ఈ వ్యవస్థలో ఎక్కడ అనారోగ్యం తలెత్తినా, అది ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంది. మన శరీర భాగాల్లో అప్పుడప్పుడు వాపు కనిపించడం తెలిసిందే. అయితే, ప్రత్యేకించి మన దేహంలోని 5 భాగాల్లో వాపు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తొడలు, పిక్కలు, మడమలు, చేతి వేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే దాన్ని తేలిగ్గా తీసుకోరాదు. ఆ వాపులు కాలేయం తీవ్ర అనారోగ్యం బారిన పడిందనడానికి సంకేతాలుగా భావించాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో ఈ వాపులు కనిపిస్తాయి. శరీరంలో అత్యంత కీలక అవయవం కాలేయం. ఇది మానవ దేహంలో 500కి పైగా జీవ క్రియలకు తోడ్పాటు అందిస్తుందంటే నమ్మలేం... కానీ ఇది నిజం. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడం, వ్యాధులతో పోరాటం, రక్తం నుంచి విషపూరిత మలినాలను తొలగించడం వంటి అత్యంత కీలక చర్యలను కాలేయం నిర్వర్తిస్తుంది. అలాంటి కాలేయానికి ఏదైనా హాని జరిగితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరైన ఆహారపు అలవాట్లు లేనివారిలో, చెడు తిండ్లు తినేవారిలో, శరీరానికి తగినంత వ్యాయామం లేనప్పుడు, అధిక బరువుతో బాధపడేవారిలో కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఈ పరిస్థితిని ఫ్యాటీ లివర్ గా పరిగణిస్తారు. ఫ్యాటీ లివర్ కారణంగా... కాలేయం పనితీరు మందగించి శరీర జీవక్రియలు అస్తవ్యస్తం అవుతాయి. సిర్రోసిస్ అనేది ఫ్యాటీ లివర్ లో చివరి దశ. ఇది ప్రాణాంతకమైనది. కాలేయం సిరోసిస్ దశకు చేరుకున్నప్పుడు శరీరంలో ఐదు భాగాల్లో వాపు కనిపిస్తుంది. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, పరిమాణంలో మరింత పెరిగినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. కాలేయంలో రక్త సరఫరాకు అవాంతరాలు ఏర్పడతాయి. దాంతో కిడ్నీలకు రక్త సరఫరా తగ్గడం, కిడ్నీలు రక్తంలో పేరుకుపోయిన అధికమోతాదులో ఉన్న లవణాలను తొలగించలేకపోవడం జరుగుతుంది. ఈ కారణంగానే తొడలు, పిక్కలు, మడమలు, పొట్ట, చేతి వేళ్లలో వాపు ఏర్పడుతుంది. చాలామంది పొట్ట ఉబ్బినప్పుడు గ్యాస్ సమస్య అనుకుంటారు. సుదీర్ఘకాలం పాటు పొట్ట ఉబ్బుగా ఉంటే లివర్ సిరోసిస్ కోణంలోనూ దీన్ని పరిశీలించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సిర్రోసిస్ కు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే అది క్యాన్సర్ గానూ, లివర్ ఫెయిల్యూర్ గానూ పరిణమించి ప్రాణాలు పోయేందుకు దారితీస్తుంది. అందుకే, ఈ ఐదు శరీర అవయవాల్లో వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకోవాలి.



# ఆయన పక్కన శ్రీలీల.. సూటవుతుందా?



తెలుగులో కెరటంలా ఎగసి.. కింద పడింది శ్రీలీల. 'పెళ్ళిసందడి' లాంటి చిన్న సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయినప్పటికీ ఆ సినిమా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టి పెద్ద పెద్ద చిత్రాల్లో అవకాశాలు తెచ్చిపెట్టింది. రెండో చిత్రం 'ధమాకా' బ్లాక్‌బస్టర్ కావడంతో ఆమె రేంజే మారిపోయింది. ఏకంగా మహేష్ బాబుతో 'గుంటూరు కారం' చేసే అవకాశం దక్కించుకుంది. కానీ ఈ చిత్రంలో శ్రీలీల పాత్ర, నటన తేలిపోయాయి.

సినిమా కూడా సరిగా ఆడలేదు. అంతకంటే ముందు స్కంద, ఆదికేశవ, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ లాంటి డిజాస్టర్లు ఖాతాలో వేసుకుంది శ్రీలీల. చూడ్డానికి క్యూట్‌గా అనిపించినా.. తాను పోషించే పాత్రలకు తగ్గ వెయిట్ తీసుకురాలేకపోవడం, హీరోల పక్కన మరీ చిన్నపిల్లలా అనిపిస్తుండటం, వాయిస్ కూడా మైనస్ కావడంతో శ్రీలీల పట్ల ప్రేక్షకుల్లో క్రమంగా నెగెటివిటీ వచ్చేసింది. దీంతో ఒక్కసారిగా శ్రీలీల ఊపు తగ్గిపోయింది. మధ్యలో ఆగిపోయిన 'ఉస్తాద్ భగత్ సింగ్' మినహా తెలుగులో ఆమెకు ఛాన్సులు లేవు. ఇలాంటి టైంలో ఆమెకు తమిళంలో ఓ బంపరాఫర్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. తమిళ టాప్ స్టార్లలో ఒకడైన అజిత్ కుమార్ సరసన శ్రీలీల నటించబోతోందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం 'విడా ముయర్చి' అనే యాక్షన్ మూవీ చేస్తున్న అజిత్.. దీని తర్వాత తన వీరాభిమాని అయిన ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఓ మూవీ ఓకే చేశాడు. అందులో శ్రీలీలను కథానాయికగా కన్సిడర్ చేస్తున్నారట. ఐతే మహేష్ బాబు పక్కనే శ్రీలీల చిన్న పిల్లలా కనిపించింది. అలాంటిది అజిత్ పక్కన అంటే ఆమెను చూడలేమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అజిత్ తెల్ల జుట్టుతో, భారీ అవతారంతో సినిమాలు చేసేస్తుంటాడు. ఆయన పక్కన అనుభవం ఉన్న హీరోయిన్లే సూట్ కాని పరిస్థితి. అలాంటిది శ్రీలీల జోడీగా నటిస్తే మరీ ఎబ్బెట్టుగా ఉంటుందేమో.

నేహా మాలిక్ బ్లూ మినీ డ్రెస్‌లో మెరిసింది



రకుల్ ప్రీత్ సింగ్ అద్భుతమైన బ్లాక్ అండ్ వైట్ ఫ్యాషన్ వీక్ ఫోటోలు

# క్యూట్ హీరోయిన్.. బేబీ బంప్ లైఫ్



టాలీవుడ్‌లో పెద్ద సినిమాలతో హిట్స్ అందుకోకపోయినా, ప్రణీత సుభాష్ తన అందంతో తో ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయవంతం అయ్యింది. ఆమె పాత్రల్లో ఆమాయకత్వం మరియు నేచురల్ నటన, ఆమెను ప్రేక్షకుల ముందర ప్రత్యేకంగా నిలబెట్టాయి. పెళ్లి తరువాత ప్రణీత సినిమాలకు కొంత దూరంగా ఉన్నా, సోషల్ మీడియాలో ఆమె మాత్రం ఎల్లప్పుడూ దర్శనమిస్తూనే ఉంటుంది.

ప్రతిరోజూ కొత్త ఫోటోలు పోస్ట్ చేస్తూ, తన ఫాలోవర్స్ ను ఆకట్టుకుంటోంది. ఆమె గ్లామర్ ఫోటోలు చూసిన అభిమానులు తన వయసు తగ్గినట్లుగా అనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఆమె మరోసారి తల్లి కాబోతున్నట్లు ఇటీవల క్లారిటీ ఇచ్చింది. ఇక తరచుగా బేబీ బంప్ ఫోటోలను షేర్ చేసుకుంటోంది. తాజాగా ప్రణీత గాగుల్స్ పెట్టుకొని ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజ్ కట్టిపడేసింది.

ప్రణీత తన బేబీ బంప్ ను హైలైట్ చేస్తూ మరింత అందంగా కనిపించింది. ఈ ఫోటోల్లో ఆమె ఇచ్చిన పోజ్ నెటిజన్లను ఆకట్టుకునేలా ఉంది. తక్కువ మేకప్ తో కూడా ఆమె తన అందాన్ని ప్రతిబింబించింది. అలాగే బంప్ లైఫ్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇటీవల ప్రణీత మలయాళ మరియు కన్నడ సినిమాలలో నటించింది. పలు డిఫరెంట్ పాత్రలు చేస్తూ, తన టాలెంట్ ను ప్రదర్శిస్తోంది. పెళ్లి అనంతరం రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేయకుండా పాత్రలను జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటూ, ఆమె కెరీర్ ను కొత్త పుంతలు తొక్కిస్తోంది. ప్రణీత తన గ్లామర్ తో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ను ఎప్పటికప్పుడు సర్ ప్రైజ్ చేస్తోంది. 2010లో 'బావ' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ప్రణీత, ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. ఆమె అందం, నటన, మరియు నేచురల్ స్టైల్ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ప్రణీత తన కెరీర్ లో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ ముందుకు సాగుతోంది.